www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలో అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సొల్లేటి గోవర్ధనాచారి — యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్. 9848246781

పోలోజు శ్రీనివాసాచారి — చైర్మన్ & ఎడిటర్. 9985389183

యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంపుటి: 266 | శనివారం, 21 ఫిబ్రవరి, 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాస చారి | పేజీలు : 8 | వెల : 5-00

YADADRI BHUVANAGIRI | VOLUME: 1 | ISSUE: 266 | SATURDAY, 21 FEBRUARY, 2026 | EDITOR: POLOJU SRINIVASA CHARY | PAGES: 8 | RS.: 5.00

# కేంద్రంలో ఏఐ మంత్రిత్వ శాఖ ఉండాలి..



- తెలంగాణలో ఏఐ స్టార్టప్ విలేజ్ ఏర్పాటు చేస్తాం: రేవంత్ రెడ్డి
- ఢిల్లీ ఏఐ సదస్సులో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. కీలక ప్రసంగం చేశారు.
- ప్రస్తుతం ఏఐకి మనిషి కంటే ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని పేర్కొన్నారు.
- కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేకంగా ఏఐ కోసం ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్, వార్తా వేదిక సూర్య:

.కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సు (ఏఐ సమ్మిట్)కు దేశ, విదేశాల నుంచి అతిథులు హాజరైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తెలంగాణ నుంచి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐ సదస్సులో ప్రసంగించారు. ప్రస్తుతం టెక్నాలజీ ప్రపంచం దూసుకెళ్తోందని పేర్కొన్న రేవంత్ రెడ్డి.. అందులో ఏఐ రాకతో మరింత వేగం పెరిగిందని తెలిపారు. అదే సమయంలో ఈ ఏఐ టెక్నాలజీలో భారత్ కూడా పరుగులు పెట్టాలంటే దాని కోసం కేంద్ర ప్రభుత్వంలో స్పెషల్‌గా ఒక మంత్రిత్వ శాఖను రూపొందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రేవంత్ రెడ్డి హితవు పలికారు. ఏఐ వినియోగం, కంట్రోల్, మార్గదర్శకాలు, నేషనల్ సెక్యూరిటీ వంటి అంశాలను ఈ మంత్రిత్వ శాఖ అత్యవసరం అని పేర్కొన్నారు.

## నార్సింగిలో ఘోరం



- ఎనిమిదో తరగతి బాలికపై గ్యాంగ్ రేప్
- చార్మినార్ దగ్గర పరిచయమైన నిందితుడు
- మాయమాటలతో చెంగిచెర్లకు తీసుకెళ్లిన వైనం
- గంజాయి, మద్యం తాగించి రాక్షసత్వం
- పాత నేరస్థుడితో పాటు ఇద్దరు బాలుర ఘాతుకం

## టారిఫ్‌లు చెల్లవన్న అమెరికా సుప్రీం కోర్టు...

- 14 లక్షల కోట్లు తిరిగి ఇచ్చేయాల్సిందే!
- ట్రంప్ స్పందన – 'ప్లాన్-బీ' సిద్ధం
- భారతీయ ఎగుమతిదారులకు, ముఖ్యంగా ఐటీ, స్టీల్, ఫార్మా రంగాలకు పెద్ద ఊరట



## చంద్రబాబును ఉద్దేశించి తాను ఏమీ అనలేదన్న అంబటి

- రాత్రి 2 గంటల సమయంలో పోలీసులు తనను కొట్టేందుకు యత్నించారని వెల్లడి
- తన ఇంటిపై దాడి చేసిన వారంతా కమ్మవారేనన్న అంబటి
- పెమ్మసాని మూల్యం చెల్లించాల్సిందేనని వ్యాఖ్య
- ముద్రగడను కోల్పోవడానికి సిద్ధంగా లేమన్న మాజీ మంత్రి



## భారత ఎగుమతులకు మళ్లీ జోష్



- ట్రంప్ ప్రతీకార సుంకాలను అమెరికా సుప్రీంకోర్టు కొట్టివేయడంతో భారత ఎగుమతులకు మళ్లీ జోష్ రానుంది.
- ముఖ్యంగా భారత్ నుంచి వస్త్రాలు, పలు రకాల వ్యవసాయ ఉత్పత్తులు...
- పాత టాం ఫలు మూడు శాతమే..
- ఆయా ఉత్పత్తులపై పాత టారి?ఫలు ఇవీ..

# నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీగా ఏపీ..

## టెక్ దిగ్గజాలతో చంద్రబాబు విస్తృత చర్చలు



ఢిల్లీ, వార్తా వేదిక సూర్య :

ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీకి కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక చర్చలు జరిపారు. టెక్ నైపుణ్యాలున్న యువశక్తే రాష్ట్రానికి అతిపెద్ద వనరని, వారిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ వంటి భవిష్యత్ రంగాల్లో ప్రపంచస్థాయి నిపుణులుగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు.

- నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీ కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యమన్న చంద్రబాబు
- ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో అడోబ్, ఆరామ్‌కో, ఎన్విడియా వంటి దిగ్గజాలతో సీఎం భేటీ
- ఏఐ లివింగ్ ల్యాబ్స్, డిజైన్ ఇంజనీరింగ్ కేంద్రాల ఏర్పాటుపై కీలక చర్చలు
- టెక్ నైపుణ్యాలున్న యువశక్తి రాష్ట్రానికి అతిపెద్ద వనరని స్పష్టం చేసిన చంద్రబాబు
- పాఠశాలల్లో రోబోటిక్స్, ఏఐ ల్యాబ్స్ ఏర్పాటుకు లెగో సంస్థతో సంప్రదింపులు

ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న 'ఇండియా ఏఐ-ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా పలు అంతర్జాతీయ టెక్ దిగ్గజ కంపెనీల అధినేతలతో ఆయన వేర్వేరుగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్చలు జరిపారు.

మిగతా 2లో



## చాలా పెద్ద తప్పు చేశావు జగన్!

### – మంత్రి నారా లోకేశ్

- లడ్డూ కల్తీ ఆరోపణలకు నిరసనగా మండలిలో వైసీపీ నిరసన
- శ్రీవారి చిత్రపటాలను వైసీపీ ఎమ్మెల్సీలు అవమానించారని లోకేశ్ ఆరోపణ
- చెప్పులతో వెంకన్న ఫొటోలు పట్టుకోవడం క్షమించరాని పాపమన్న లోకేశ్
- జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని తీవ్ర విమర్శలు

## హైదరాబాద్‌లోని చట్నీస్ హోటల్‌లో భారీ పేలుడు

- అధిక వేడి కారణంగా స్టీమర్ పేలినట్లు ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు
- బయటకు పరుగులుతీసిన సిబ్బంది, కస్టమర్లు
- ప్రమాదంలో ముగ్గురికి గాయాలు, ఆసుపత్రికి తరలింపు




## జగన్‌పై మంత్రి అనిత సెటైర్

- టీటీడీ నెయ్యి సరఫరాపై జగన్ ఆరోపణలకు మంత్రి అనిత కౌంటర్
- హెరిటేజ్‌కు, ఇందాపూర్ కంపెనీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ
- సాక్షి పేపర్, భారతీ సిమెంట్ ధరలు పెరిగిన విషయాన్ని గుర్తుచేసిన అనిత
- వైవీ సుబ్బారెడ్డి హయాంలోనే నెయ్యి కల్తీ జరిగిందని తీవ్ర ఆరోపణలు



రెండు రోజుల వ్యవధిలోనే నాంపల్లి

## కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

- ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు
- బాంబు పేలబోతోందని బెదిరించిన దుండగులు
- బాంబు, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించిన పోలీసులు



# నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీగా ఏపీ..

ఏపీ పెవిలియన్‌లో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే, ఆరామ్‌కో ఇండియా డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ ఐతుక్లైర్, లెగో ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్, ఆధార్ ఫౌండర్ సీటీఓ శ్రీకాంత్ నాదముని, ఖోస్లా వెంచర్స్ ఎండీ వినోద్ ఖోస్లా వంటి ప్రముఖులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో భేటీ సందర్భంగా, ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చడమే తన లక్ష్యమని చంద్రబాబు వివరించారు. క్రియేటర్ ఎకానమీని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి సహకారం అందించాలని కోరారు. ఇందుకు స్పందించిన శంతను నారాయణ్, విద్యార్థులు, నిపుణులకు నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేకంగా క్రియేటర్ సాఫ్ట్‌వేర్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. ఏపీలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటు, పౌరసేవల డిజిటలైజేషన్ వంటి అంశాలపై కూడా ఇరువురి మధ్య ఫలప్రదమైన చర్చ జరిగింది. ప్రపంచ ఇంధన దిగ్గజం సౌదీ ఆరామ్‌కో ప్రతినిధులతో ముఖ్యమంత్రి జరిపిన చర్చల్లో ఏపీలో సౌర విద్యుత్‌తో సహా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై దృష్టి సారించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు రాష్ట్రం అత్యంత అనువైన ప్రాంతమని, ఇక్కడ కార్యకలాపాలు విస్తరించాలని ఆరామ్‌కోను ఆహ్వానించారు.

**ఏఐ, డిజైన్ రంగాల్లో భాగస్వామ్యానికి పిలుపు**

ఏఐ చిప్‌ల తయారీలో అగ్రగామిగా ఉన్న ఎన్విడియా సంస్థ వైస్ ప్రెసిడెంట్ కాలిస్టా రెడ్‌మెండ్‌తో సీఎం భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న 'ఏపీ ఫస్ట్' ప్రాజెక్టులో పాలుపంచుకోవాలని కోరారు. ఆటోడెస్క్ సీఈఓ మైక్ హేలీతో మాట్లాడుతూ.. ఏపీలో డిజైన్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ కోసం ఒక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) అభివృద్ధి చేయాలని సూచించారు.

**పాఠశాల స్థాయి నుంచే టెక్నాలజీ విద్య**

పాఠశాల విద్యార్థులకు చిన్నతనం నుంచే టెక్నాలజీపై అవగాహన కల్పించేందుకు లెగో ఎడ్యుకేషన్ సంస్థ సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు.

రాష్ట్రంలోని పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ లెర్నింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్‌ను కోరారు. విశాఖపట్నంలో 'లెగోల్యాండ్ కల్చరల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్' ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించారు. క్వాంటెలా ఇంక్ చైర్మన్ శ్రీధర్ గధితో సమావేశమై స్మార్ట్ గవర్నెన్స్, పౌరసేవల్లో ఏఐ సొల్యూషన్స్ వినియోగంపై చర్చించారు. ఏఐ స్టాళ్లను సందర్శించన సీఎం సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ఏఐ సమ్మిట్‌లోని వివిధ స్టాళ్లను సందర్శించారు. ఎన్విడియా, టాటా, ఇంటెల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు.

వ్యవసాయం, వైద్యం, పరిశ్రమల్లో ఏఐ వినియోగం ద్వారా వస్తున్న ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టాటా సంస్థ ఏపీలో



అమలు చేస్తున్న 'సంజీవని' (డిజిటల్ హెల్త్ రికార్డులు), డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రదర్శించింది. రోబోటిక్స్, ఏఐ ఆధారిత సేవల గురించి సీఎం ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ, నాలెడ్జ్ ఎకానమీలో అగ్రగామిగా నిలపాలన్న తన దార్శనికతను చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు.

## చంద్రబాబును ఉద్దేశించి తాను ఏమీ అనలేదన్న అంబటి

మూడు కేసులకు సంబంధించి 18 రోజుల పాటు మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ మూడు కేసుల్లో బెయిల్ మంజూరు కావడంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పై మండిపడ్డారు. "24 గంటల్లో సినిమా చూపిస్తానన్నావ్... 18 రోజులు సినిమా చూపించావు. ఇందులో ఎవరు హీరో? నేనే హీరో. మీరు విలన్లు అయ్యారు" అని అన్నారు.

**మీడియాతో మాట్లాడుతూ అంబటి చేసిన కీలక వ్యాఖ్యలు ఇవే:**

ఇరవై రోజులుగా ఎన్నో జరిగాయి. ఏం జరిగిందో ప్రజలు అర్థం చేసుకున్నారు. జనవరి 31 అర్ధరాత్రి నల్లపాడు పోలీసులు అరెస్టు చేశారు. కోర్టు బెయిల్ ఇవ్వడంతో మొన్న విడుదల అయ్యాను. ఈ 18 రోజులు మాట్లాడే అవకాశమే రాలేదు. నా కూతురు అందరికీ అర్థమయ్యేలా అన్ని విషయాలు చెప్పింది. టీడీపీ కట్టిన ఫ్లెక్సీ వద్దకు వెళ్లి మంచి పద్ధతి కాదని చెప్పే ప్రయత్నం చేశాను. ఫ్లెక్సీని నేను చించివేయలేదు. మరుసటి రోజు గుళ్లలో పూజలు చెయ్యమని పార్టీ నుంచి సమాచారం వచ్చింది. పర్మిషన్ తీసుకుని అక్కడకు వెళ్లాను. తిరిగి వస్తుంటే కారు అడ్డుకుని అమ్మ, అక్క అంటూ బూతులు తిట్టారు. ఆ తర్వాతే నేను కూడా తిట్టాను. తర్వాత ఇంటికొచ్చి ఆలోచిస్తే నా అంతరాత్మ ఒప్పుకోలేదు. నేను అన్న



మాటలు చంద్రబాబును ఉద్దేశించి కాదు. ఇంటికి వచ్చిన తర్వాత పశ్చాత్తాపానికి గురయ్యాను. ఐదు గంటలకు ఇంటివద్దకు పలు నియోజకవర్గాల నుంచి భారీగా జనం వచ్చారు. నా కుటుంబ సభ్యులు, మనవళ్లు ఇంట్లో ఉన్నారు. ఏడు గంటలపాటు టీడీపీ గూండాలు రచ్చ చేశారు. ఇంటిపై దాడి చేసిన వారంతా కమ్మవారే. పోలీసుల అండతో రెచ్చిపోయారు. ఎక్కడైనా పోలీసులు, గూండాలు ఒక్కటవుతారా? వైసీపీ వారిని మా ఇంటి వద్దకు రానివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు. పారిపోవాలని సీఐ గంగా వెంకటేశ్వర్లు నాతో చెప్పారు. పారిపోవడం కన్నా చచ్చిపోవడం మేలని నేను చెప్పాను. పోలీసులు నన్ను తీసుకెళ్లి లాకప్ లో పెట్టారు. రాత్రి 2 గంటలకు స్టేషన్ పైకి తీసుకెళ్లి నన్ను కొట్టడానికి ప్రయత్నించారు. కానీ కొట్టలేదు. నన్ను కొట్టడానికి ప్రయత్నించడంపై న్యాయపోరాటం చేస్తా. నల్లపాడు సీఐ వంశీ రిమాండ్ రిపోర్ట్ లో... "కమ్మ నా కొడకల్లారా" అని తిట్టానని రాశాడు. నా ఇద్దరు అల్లుళ్లు కమ్మవారే. కులాల పేరుతో రెచ్చగొడుతున్నది మీరే. పెమ్మసాని చంద్రశేఖర్ మూల్యం చెల్లించే రోజు వస్తుంది. తప్పక మూల్యం చెల్లించాల్సిందే. పోలీసులతో హత్యలు చేయించడం చంద్రబాబుకు అలవాటే. ఆ అలవాటు నారా లోకేశ్ కి వచ్చింది. నేను కమ్మ వ్యతిరేకిని కాదు. నన్ను నిర్మూలించాలని రెడ్ బుక్ లో రాసుకున్నారట చంద్రబాబు కమ్మని ప్రభుత్వానికి పవన్ కల్యాణ్ కాపుకాస్తున్నాడు. వంగవీటి రంగాను కోల్పోయాం. ముద్రగడను కోల్పోవడానికి సిద్ధంగా లేము.

## టారిఫ్‌లు చెల్లవన్న అమెరికా సుప్రీం కోర్టు...

**కడప డెస్క్ :ప్రశ్నించే హక్కు: ఫిబ్రవరి 20:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలకు ఆ దేశ అత్యున్నత న్యాయస్థానం భారీ షాక్ ఇచ్చింది. ప్రపంచ దేశాల నుంచి వచ్చే దిగుమతులపై ట్రంప్ సర్కార్ విధించిన గ్లోబల్ టారిఫ్లను అమెరికా సుప్రీంకోర్టు కొట్టివేసింది.ఫిబ్రవరి 20న వెలువరించిన ఈ తీర్పులో 6–3 మెజారిటీతో న్యాయస్థానం ట్రంప్ నిర్ణయాన్ని తప్పుబట్టింది. 'అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం'ప్రకారం అధ్యక్షుడికి అడ్డగోలుగా సుంకాలు విధించే అధికారం లేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పుతో ఇప్పటివరకు ప్రభుత్వం వసూలు చేసిన సుమారు ￡175 బిలియన్ల (దాదాపు 14 లక్షల కోట్ల రూపాయలు) పైగా నిధులను తిరిగి ఆయా కంపెనీలకు చెల్లించాల్సి ఉంటుంది.

ఇది అమెరికా బడ్జెట్పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.పన్నులు లేదా సుంకాలు విధించే అధికారం కేవలం కాంగ్రెస్కు (అమెరికా పార్లమెంట్) మాత్రమే ఉంటుందని, అధ్యక్షుడు తన పరిధిని మించి ఈ నిర్ణయం తీసుకున్నారని చీఫ్ జస్టిస్ జాన్ రాబర్ట్స్ తన తీర్పులో పేర్కొన్నారు. జాతీయ అత్యవసర పరిస్థితిని సాకుగా చూపి ఏకపక్షంగా ప్రపంచ వాణిజ్యంపై పన్నులు వేయడం చట్టబద్ధం కాదని కోర్టు తేల్చిచెప్పింది. ట్రంప్ తన రెండో విడత పదవీ బాధ్యతలు చేపట్టాక, చైనా, మెక్సికో, కెనడా, భారత్ వంటి దేశాల నుంచి వచ్చే వస్తువులపై 10% నుండి 50% వరకు అదనపు సుంకాలు విధించారు. ముఖ్యంగా ఫెంటానిల్ డ్రగ్ సరఫరాను అడ్డుకోవడంలో విఫలమైనందుకు మెక్సికోపై, వాణిజ్య లోటును తగ్గించేందుకు ఇతర దేశాలపై ఈ 'టారిఫ్ బాంబు' వేశారు. ట్రంప్ విధించిన సుంకాలను సవాల్ చేసిన దేశాలలో భారత్ కూడా ఒకటి. ఈ తీర్పుతో భారతీయ ఎగుమతిదారులకు, ముఖ్యంగా ఐటీ, స్టీల్, ఫార్మా రంగాలకు పెద్ద ఊరట లభించనుంది.

**ట్రంప్ స్పందన – 'ప్లాన్–బి' సిద్ధం**

ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే నిర్ణయమని, దీనివల్ల విదేశీ కంపెనీలకే లాభమని ఆయన విమర్శించారు. అయితే, కోర్టు అడ్డుకున్నా తన వద్ద 'ప్లాన్–బి' సిద్ధంగా ఉందని, ఇతర చట్టపరమైన మార్గాల ద్వారా ఈ సుంకాలను మళ్ళీ అమలు చేస్తానని ఆయన హెచ్చరించారు. మొత్తానికి, అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రపంచ వాణిజ్య యుద్ధంలో ఒక కీలక మలుపుగా మారింది. ఇది అధ్యక్షుడి అపరిమిత అధికారాలకు అడ్డుకట్ట వేయడమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## రెండు రోజుల వ్యవధిలోనే నాంపల్లి కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

హైదరాబాద్ నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. దుండగులు ఈమెయిల్ ద్వారా కోర్టు సిబ్బందికి ఈరోజు బెదిరింపులు పంపారు. కోర్టు ప్రాంగణంలో బాంబు అమర్చామని, దానికి టైం కూడా సెట్ చేశామని, బాంబు పేలబోతోందని ఈమెయిల్ ద్వారా బెదిరించారు. వెంటనే కోర్టు సిబ్బంది పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా నిమిషాల వ్యవధిలోనే వారు కోర్టు వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడున్న న్యాయవాదులు, కక్షిదారులను బయటకు పంపించారు. బాంబు, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. ఈనెల 18వ తేదీ కూడా నాంపల్లి కోర్టుకు బంబు బెదిరింపులు వచ్చాయి. అదే రోజున కరీంనగర్, అనంతపురం, రాజమండ్రి కోర్టులకు కూడా బెదిరింపులు రావడం గమనార్హం. అయితే, ఆయా కోర్టుల్లో నిర్వహించిన తనిఖీల్లో బాంబుల ఆచూకీ లభించలేదు. ఇవన్నీ నకిలీ బెదిరింపులుగా పోలీసులు నిర్ధారించారు.

# భారత ఎగుమతులకు మళ్లీ జోష్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** ట్రంప్ ప్రతీకార సుంకాలను అమెరికా సుప్రీంకోర్టు కొట్టివేయడంతో భారత ఎగుమతులకు మళ్లీ జోష్ రానుంది. ముఖ్యంగా భారత్ నుంచి వస్త్రాలు, పలు రకాల వ్యవసాయ ఉత్పత్తులు, రొయ్యలు, రతాలు–ఆభరణాలు, వాహన విడిభాగాలు, యంత్ర పరికరాల పరిశ్రమలు, ఎగుమతిదారులకు ప్రయోజనం కలగనుంది. ప్రతీకార సుంకాల రద్దుతో అమెరికా మార్కెట్లో భారత ఉత్పత్తుల ధరలు తగ్గి, డిమాండ్ ఊపందుకునే అవకాశముంది. ప్రతీకార సుంకాల కొట్టివేతతో భారత ఉత్పత్తులపై అంతకుముందటి యాంటీ డంపింగ్, కౌంటర్ వెయిలింగ్, జాతీయ భద్రత ఆధారిత టారిఫలు కొనసాగనునాయి. సుమారు రూ.75.3 వేల కోట్ల (8.3 బిలియన్ డాలర్ల) విలువైన ఉత్పత్తులకు అవి వర్తించనునాయి. అమెరికాకు భారత మొత్తం ఎగుమతులు రూ.7.26 లక్షల కోట్ల (80 బిలియన్ల)లో.. పాత సుంకాలు వర్తించే ఉత్పత్తుల విలువ సుమారు 10.4శాతమే. ప్రతీకార సుంకాల తరహాలో కాకుండా.. ఆయా ఉత్పత్తులను, రకాలను బట్టి వేర్వేరుగా ఆ టారిఫ్ వర్తిస్తాయి. ఆ టారీఫలనీ కూడా ట్రంప్ సుంకాల కంటే చాలా తక్కువ. సగటున మొత్తం భారత ఉత్పత్తులపై సుంకాలు 3.3 శాతమే. అదే వాణిజ్య ఒప్పందం ఫ్రేమ్‌వర్క్‌పై ప్రకటన సందర్భంగా చెప్పిన సుంకాలు ఏకంగా 18శాతం కావడం గమనార్హం. డబ్ల్యూటీవోలో భారత్ సభ్యదేశం కావడంతో.. అమెరికా భారత్‌కు 'మోస్ట్ ఫేవర్డ్ నేషన్ (ఎంఎఫ్ఎన్)' హోదా ఇచ్చింది. దాని ప్రకారం చాలా ఉత్పత్తులపై టారిఫలు ఉండవు. కొనింటిపై మాత్రం ఉత్పత్తులు, వాటి ఉప ఉత్పత్తులకు విడివిడిగా ప్రత్యేక టారిఫ్ వర్తిస్తాయి. భారత ఎగుమతుల్లో సగటున ఫార్మాపై 1.06, రసాయనాలపై , ఎలక్ట్రానిక్స్‌పై 0.45, యంత్రాలు, కంప్యూటర్లపై 1.3, వస్త్రాలపై 9, ప్లాస్టిక్, కళాకృతులపై 8, రతాలు–ఆభరణాలపై 2.1, ఇనుము, ఉక్కుపై 5, ఖనిజాలు, పెట్రోలియం ఉత్పత్తులపై వరకు పాత టారిఫలు ఉనాయి.

# జగన్‌పై మంత్రి అనిత సెటైర్

తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) నెయ్యి సరఫరా అంశంలో వైసీపీ అధినేత జగన్ ఇవాళ మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసలు సమస్య అయిన కల్తీని పక్కనపెట్టి, సంబంధం లేని హెరిటేజ్ సంస్థపై జగన్ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె, జగన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

**హెరిటేజ్‌కు, ఇందాపూర్‌కు సంబంధమే లేదు**

జగన్ ఆరోపిస్తున్నట్లుగా హెరిటేజ్‌కు, ఇందాపూర్ కంపెనీకి ఎలాంటి యాజమాన్య సంబంధం లేదని అనిత స్పష్టం చేశారు. ఇందాపూర్ అనేది బల్క్ మార్కెటింగ్ చేసే సంస్థ అని, అది చీజ్, పన్నీర్, టెట్రాప్యాక్ పాలు వంటి ఉత్పత్తులను తయారు చేసి హెరిటేజ్ వంటి కంపెనీలకు విక్రయిస్తుందని వివరించారు. హెరిటేజ్ సంస్థ నేరుగా వినియోగదారులకు మాత్రమే నెయ్యిని విక్రయిస్తుందని, ఎన్నడూ బల్క్‌గా ట్యాంకర్ల ద్వారా ఇతర కంపెనీలకు సరఫరా చేయలేదని తెలిపారు. "హెరిటేజ్ నుంచి ఇందాపూర్‌కు నెయ్యి వెళ్లి, అక్కడి నుంచి టీటీడీకి వస్తుందని చెప్పడానికి కనీసం బుర్ర పనిచేస్తుందా?" అని ఆమె ఎద్దేవా చేశారు. హెరిటేజ్ సంస్థ తన సిద్ధాంతాల ప్రకారం దేవాలయాలకు బల్క్‌గా సరఫరా చేయదని, ఈ విషయం చిన్నపిల్లవాడిని అడిగినా చెబుతాడని అన్నారు.

**ధరల పెరుగుదలపై చిన్న లాజిక్ మిస్సయ్యారు**

2015లో రూ.280 ఉన్న నెయ్యి ధర, 2026 నాటికి రూ.650కి ఎందుకు పెరిగిందని జగన్ ప్రశ్నించడాన్ని అనిత తప్పుబట్టారు. కాలంతో పాటు ధరలు పెరగడం సహజమని, ఈ చిన్న లాజిక్‌ను జగన్ ఎలా విస్మరించారని ఆమె ప్రశ్నించారు. "మీరు సాక్షి పేపర్ ప్రారంభించినప్పుడు దాని ధర రూ.2, ఇప్పుడు రూ.6.50. భారతీ సిమెంట్ బస్తా ధర రూ.250 నుంచి రూ.450కి పెరిగింది. 2015లో రూ.19 ఉన్న పాల ప్యాకెట్ ఇప్పుడు రూ.40కి చేరింది. పాల ధర పెరిగితే నెయ్యి ధర పెరగదా? బహుశా పాలు లేకుండానే నెయ్యి తయారుచేసే టెక్నాలజీ మీ తాడేపల్లి ప్యాలెస్‌లో ఉందేమో" అని ఆమె వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కర్ణాటకలో పాల ధరలు అధికంగా ఉండటం వల్లే నందిని డైరీ టీటీడీకి రూ.700కు నెయ్యి సరఫరా చేసిందని, ఆ విషయం గురించి జగన్ ఎందుకు మాట్లాడరని నిలదీశారు.

**అసలు దొంగ మీ బాబాయే**

అసలు సమస్య అయిన నెయ్యి కల్తీ గురించి మాట్లాడకుండా, జగన్ సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని అనిత ఆరోపించారు. నెయ్యి కల్తీ జగన్ ప్రభుత్వ హయాంలో, ఆయన బాబాయి వైవీ సుబ్బారెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే జరిగిందని అనిత తీవ్ర ఆరోపణలు చేశారు. "నెయ్యిలో రసాయనాలు కలిశాయని సిట్, ఎన్డీడీబీ రిపోర్టులు స్పష్టంగా తేల్చాయి. కల్తీ జరిగిందని నిర్ధారణ అయ్యాక కూడా అప్పటి మీ ప్రభుత్వం ఆ కంపెనీ టెండర్‌ను ఎందుకు రద్దు చేయలేదు? ఎందుకు ఆ సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టలేదు?" అని ఆమె సూటిగా ప్రశ్నించారు. కల్తీ జరిగిందని చార్జ్‌షీట్‌లో ఉన్నా, మీ బాబాయి స్వయంగా అంగీకరించినా దాని గురించి మాట్లాడకుండా, ముక్కు ఎక్కడ ఉందంటే చుట్టూ తిప్పి చూపినట్లు హెరిటేజ్ గురించి ఎందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

**టెండర్ నిబంధనలు మార్చిందెవరు?**

కేవలం తమకు నచ్చిన కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకే జగన్ ప్రభుత్వం టెండర్ నిబంధనలను నీరుగార్చిందని అనిత ఆరోపించారు. "ఒక చుక్క పాలు కూడా సేకరించని కంపెనీలు కూడా నెయ్యి సరఫరా చేసేలా నిబంధనలను మార్చారు. రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు తగ్గించారు. ఇవన్నీ ఎవరికోసం చేశారు? కల్తీపై చర్చకు మేము సిద్ధం. ఆధారాలు చూపించమన్నందుకే ప్రజలకు ఈ వాస్తవాలు వివరిస్తున్నాం. దమ్ముంటే కల్తీ గురించి మాట్లాడండి" అని జగన్‌కు ఆమె సవాల్ విసిరారు.

## చాలా పెద్ద తప్పు చేశావు జగన్!

వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలిలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాలను అవమానించారని, ఇది క్షమించరాని పాపమని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని, హిందువుల మనోభావాలంటే అస్సలు లెక్కలేదని ఆయన మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ అయ్యిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఆరోపణలకు నిరసనగా వైసీపీ సభ్యులు శుక్రవారం శాసనమండలికి శ్రీవారి చిత్రపటాలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బూట్లు, చెప్పులతోనే స్వామివారి చిత్రపటాలను పట్టుకుని ప్రదర్శించారని, సభ ముగిశాక వాటిని అక్కడే వదిలేసి వెళ్లారని లోకేశ్ ఆరోపించారు. ఈ ఘటనపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. "శ్రీవారికి చేసిన మహా పాపం కప్పిపుచ్చుకోవడానికి మహాపరాధం చేశావు జగన్. మీ వైసీపీ ఎమ్మెల్సీలు బూట్లు, చెప్పులతో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేశారు. అంతే కాకుండా, కౌన్సిల్‌లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలు అక్కడే విసిరేసి వెళ్ళిపోవడం క్షమించరాని పాపం. వెంకన్నతో పెట్టుకోవద్దు జగన్!" అంటూ లోకేశ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ మేరకు తన విమర్శలకు ఆధారంగా నారా లోకేశ్ వీడియోను కూడా పంచుకున్నారు.

## హైదరాబాద్‌లోని చట్నీస్ హోటల్‌లో భారీ పేలుడు

హైదరాబాద్ నగరంలోని ఓ హోటల్లో భారీ పేలుడు సంభవించింది. అధిక వేడి కారణంగా ఇడ్లీ స్టీమర్ పేలిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఎల్బీనగర్‌లోని ఆర్కేపురం చట్నీస్ హోటల్‌లో మధ్యాహ్నం పేలుడు జరిగింది. ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు చోటు చేసుకోవడంతో హోటల్ సిబ్బంది, కస్టమర్లు బయటకు పరుగు తీశారు. ఈ ఘటనలో ముగ్గురు సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు, హైడ్రా సిబ్బంది, బాంబు స్క్వాడ్ బృందాలు కిచెన్‌ను పరిశీలించాయి.

## నార్సింగిలో ఘోరం

పరిచయం ఉన్న బాలుడే కదా అని నమ్మి వెళ్లిన ఆ బాలికకు ప్రాణ సంకటమైంది. మాయమాటలతో తీసుకెళ్లి, కత్తులతో బెదిరించి, బలవంతంగా మద్యం తాగించి రాత్రంతా నరకం చూపించారు ముగ్గురు మృగాళ్లు. హైదరాబాద్ శివారు చెంగిచెర్లలోని ఖాళీగా ఉన్న ఓ డబుల్ బెడ్రూం ఇల్లు ఈ దారుణానికి వేదికైంది. నార్సింగిలో నివాసం ఉంటున్న ఎనిమిదో తరగతి బాలికకు, చార్మినార్ మదీనా వద్ద పాత పరిచయమున్న ఓ బాలుడు (16) తారసపడ్డాడు. స్నేహం పేరుతో ఫోన్ నంబర్ తీసుకున్న సదరు బాలుడు, వారం రోజుల తర్వాత ఆమెను కలవాలని పిలిచాడు. ఈ నెల 16న స్కూల్‌కు అని చెప్పి వెళ్లిన బాలిక, చార్మినార్‌లో అతడిని కలిసింది. అక్కడ మరో ఇద్దరు స్నేహితులతో కలిసి ఆమెకు బిర్యానీ తినిపించి, ఆటోలో చెంగిచెర్లకు తీసుకెళ్లారు. నిందితుల్లో ఒకడైన ఇమ్రాన్ తల్లిదండ్రులకు ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్రూం ఇల్లు ప్రస్తుతం ఖాళీగా ఉంది. ఆ ఇంటికి తీసుకెళ్లి బాలికకు బలవంతంగా మద్యం తాగించారు. ఆమె అడ్డు తిరగడంతో కత్తులతో చంపేస్తామని బెదిరించి ముగ్గురూ సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. రాత్రయినా బాలిక ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. నార్సింగి పోలీసులు సాంకేతిక ఆధారాలతో గాలించి చెంగిచెర్లలోని ఇంట్లో ఉన్న బాలికను రక్షించారు. నిందితుల్లో ఒకడైన ఇమ్రాన్ (21)పై ఇప్పటికే 8 కేసులు ఉన్నాయని, అతడు రెయిన్ బజార్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ అని తేలింది. అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాలుడి (16)ని జువైనల్ హోమ్‌కు తరలింపు. పరారీలో మరో బాలుడి కోసం గాలింపు కొనసాగుతోంది. నిందితులు ముగ్గురూ తలాబ్‌కట్ట ప్రాంతానికి చెందిన వారని, వీరు చిన్న చిన్న దొంగతనాలు, గొడవలకు పాల్పడే బ్యాచ్ అని పోలీసులు గుర్తించారు. బాధితురాలు ప్రస్తుతం ఆసుపత్రిలో కోలుకుంటోంది.

## కేంద్రంలో ఏఐ మంత్రిత్వ శాఖ ఉండాలి..

సమాజంలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి కొత్త కొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఏ విధంగా మార్చాయో.. ఇప్పుడు ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక టెక్నాలజీ అని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఏఐ కేవలం ఇంకో టెక్నాలజీ మాత్రమే కాదని.. మానవ పరిణామ క్రమంలో చాలా కీలక మలుపు అని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉన్న మెషీన్లు, టెక్నాలజీల లాగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని.. సమాచారాన్ని విశ్లేషించగలదని.. దానికి అనుగుణంగా నిర్ణయాలు కూడా తీసుకుంటుందని వెల్లడించారు. అయితే ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఏఐ టెక్నాలజీలో పోటీ మొదలైందని.. ఏఐలో కొన్ని దేశాలు, కంపెనీలు చాలా అడ్వాన్స్‌డ్‌గా ఉన్నాయని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో పారిశ్రామిక విప్లవాల్లో అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోవడాన్ని గుర్తు చేసిన సీఎం రేవంత్.. ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని ముందస్తు జాగ్రత్తలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా సర్వీసులు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో అప్రతిహత విజయాలు దక్కించుకున్న భారత్.. ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. భారత్‌కు నేషనల్ ఏఐ రోడ్‌మ్యాప్ చాలా అత్యవసరమని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఏఐ డెవలప్‌మెట్‌కు సంబంధించి ప్రతీ దశలో సెమీకండక్టర్ చిప్ తయారీ, జీపీయూ సామర్థ్యాలు, డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ వినియోగం, ఏఐ ప్లాట్‌ఫామ్‌లు, అప్లికేషన్లు వంటి స్పష్టమైన వ్యూహాలతో భారత్ ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రపంచంలో ఏఐ తెస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే హైదరాబాద్‌లో అలాంటి ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వరల్డ్ క్లాస్ రీసెర్చ్‌లు చేసేందుకు దేశంలో ఏఐ యూనివర్సిటీని నెలకొల్పాలని సూచించారు. ఏఐ అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో ఉద్యోగాల కోతపై వస్తున్న ఆందోళనలను ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏఐ కారణంగా కొన్ని రంగాల్లో ఉద్యోగాలు పోవడం ఖాయమన్నారు.

అదే సమయంలో మనం కొత్తగా స్కిల్స్ నేర్చుకోవడం, ఉన్న వాటిని అప్‌గ్రేడ్ చేసుకోవడం ద్వారా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐ స్టార్టప్‌లకు సపోర్టు చేసేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్త ఏఐ ఆవిష్కరణల కోసం ఏఐ స్టార్టప్ విలేజ్‌ను తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం రెడీగా ఉందని ప్రకటించారు.

# నెదునూరు గేట్ వద్ద పట్టుపడ్డ 10.61 కిలోల గంజాయి

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- కందుకూర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. సీతారాం



**మహేశ్వరం, ఫిబ్రవరి 20, వార్త వేదిక సూర్య**
మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు పోలీస్ స్టేషన్, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. సీతారాం కి నెదునూరు గేట్ వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందింది.అందుకు వెంటనే పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని వారిని తనిఖీ చేయగా, వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించబడింది. అనంతరం విధి ప్రకారం ఇద్దరు పంచులను పిలిపించి, వారి సమక్షంలో విచారణ నిర్వహించగా, ఆ వ్యక్తులు తమ వివరాలను క్రింది విధంగా తెలియజేశారు మల్లిశెట్టి దుర్గా మల్లికార్జున రాజు, తండ్రి: ఆదిబాబు, నివాసం: కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. స్వగ్రామం: కృష్ణాపురం గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.రామావత్ మోద మహేష్, తండ్రి: నిరంజన్, నివాసం: కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. స్వగ్రామం: వి. మాడుగుల గ్రామం మండలం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్. వారి వద్ద నుండి సుమారు 10.61 కిలోల గంజాయి మరియు 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు ఈ కేసులో గంజాయి సరఫరా చేసిన వ్యక్తి శాంతి పరారీలో ఉన్నాడు. అతనిని పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. సీతారాం తెలిపారు.

# ప్రతి ఓటుకు ఆధార్ కార్డు అనుసంధానం చేయాలి..దేశంలో ఒక దగ్గరే ఓటు హక్కు వుండాలి..

- ఓటుకు నోటు ఇవ్వొద్దు-ఓటుకు నోటు తీసుకో వద్దు
- ప్రతికంఠం పూర్ణ చందర్ రాజు
- మాజీ జెడ్పీటీసీ సభ్యులు



ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 20 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల ప్రతి ఓటరుకు ఆధార్ కార్డు అనుసంధానం చేయాలని ఓటుకు నోటు వ్యవస్థ మారాలని డబ్బులు ఇవ్వొద్దని తీసుకోవద్దని వ్యవస్థను మార్చాలని ఎన్నికల కమీషన్ ఖచ్చితమైన నిర్ణయం చేయాలని అందు కొరకై అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని ఆత్మకూరు మాజీ జెడ్పీటీసీ సభ్యులు సీనియర్ నాయకులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు పిలుపునిచ్చారు. ఈ వ్యవస్థ మారకుంటే గ్రామాలు ప్రజలు దోపిడీకి గురి అవుతారని లంచగొండి తనం పెరిగిపోతుందని యువత నడుం బిగించి ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఓట్లలో ఎన్నికల్లో ఇన్ని అవకతవకలు జరుగుతున్నా ప్రభుత్వాలు ఎన్నికల కమీషన్ నిమ్మకు నీరెత్తినట్టు కూర్చున్నాయని ఆయన అన్నారు మంచికి స్థానం లేకుండా పోయిందని ఇదే విదంగా కొనసాగితే గుండా రాజకీయాలు ఇంకా పెరుగుతాయని వాపోయారు ఓటుకు రేషన్ కార్డు అనుసంధానం చేస్తే స్వచ్ఛమైన ఓట్లు మిగులు తాయని పట్టణాలలో గ్రామాల్లో ఓట్లు వుంటున్నాయని అందరం ఒక ఉద్యమం గా తీసుకొని వ్యవస్థను మార్చాలని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

# అంగన్ వాడీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





**మోత్కూరు: ఫిబ్రవరి 20 (వార్తా వేదిక సూర్య ) .**
అంగన్ వాడీ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తాను అందుబాటులో ఉండి నిరంతరం కృషి చేస్తానని 9వ, వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని కొండాపురం గ్రామంలో అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్ వాడి టీచర్ సువర్ణ తమ అంగన్ వాడి కేంద్రంలో ప్యాన్ లేక విద్యార్థులు ఉక్కపోతతో దేవ ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్ శ్రీకాంత్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే ప్యాన్ ఇప్పిస్తానని, హామీ ఇచ్చారు. అనంతరం కౌన్సిలర్ చేత చిన్నారులకు అన్న ప్రసారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బీసు రవి, నీల వెంకటేశం, మన్నె మల్లయ్య, బీసు ప్రశాంత్, మన్నె రామచంద్రయ్య, మన్నె నవీన్ మన్నే బాలకృష్ణ, మొల్కల వెంకటేశం బబ్బురి మహేష్, బీసు చందు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్ల వెంకన్న మున్సిపల్ వైస్ చైర్మెన్ కావడం ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణం.



**మోత్కూరు: ఫిబ్రవరి 20 (వార్తా వేదిక సూర్య )**
ఇటీవల మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మెన్ గా పల్లెర్ల వెంకన్న గుప్తా ఎన్నిక కావడం ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణమని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మొగుళ్ళపల్లి సోమయ్య అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి వైస్ చైర్మెన్ గా పదవీ బాధ్యతలు స్వీరించిన పల్లెర్ల వెంకన్న గుప్తాను మోత్కూరు ఆర్యవైశ్య సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ వెంకన్న గుప్తా పేదరికంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొని మున్సిపల్ పరిధిలోని అనేక సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల 1వ,వార్డు కౌన్సిలర్ గా ఘన విజయం సాధించి మున్సిపల్ వైస్ చైర్మెన్ పదవిని స్వీకరించడం గర్వకారణమని, అభినందనీయమన్నారు. ప్రతి నిత్యం యువత, ప్రజలకు అందుబాటులో ఉంటున్న వెంకన్న భవిష్యత్ మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు వర్తక సంఘం అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సోమ సంతోష్ కుమార్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గుండా రాములు, పట్టణ కోశాధికారి బుక్క విశ్వనాథం, వీరవెల్లి ప్రవీణ్ కుమార్, మండల నాయకులు మాశెట్టి వెంకన్న, బుస్స రవి,సోమ నర్సయ్య, బండారు ప్రసాద్,మిట్టపల్లి నాగేష్,,అనంతుల వెంకటేశ్వర్లు, మురారిశెట్టి శ్రీధర్, గుజ్జ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల వెంకన్న మున్సిపల్ వైస్ చైర్మెన్ కావడం ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణం.



**మోత్కూరు: ఫిబ్రవరి 20 (వార్తా వేదిక సూర్య )**
ఇటీవల మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మెన్ గా పల్లెర్ల వెంకన్న గుప్తా ఎన్నిక కావడం ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణమని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మొగుళ్ళపల్లి సోమయ్య అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి వైస్ చైర్మెన్ గా పదవీ బాధ్యతలు స్వీరించిన పల్లెర్ల వెంకన్న గుప్తాను మోత్కూరు ఆర్యవైశ్య సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ వెంకన్న గుప్తా పేదరికంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొని మున్సిపల్ పరిధిలోని అనేక సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల 1వ,వార్డు కౌన్సిలర్ గా ఘన విజయం సాధించి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని స్వీకరించడం గర్వకారణమని, అభినందనీయమన్నారు. ప్రతి నిత్యం యువత, ప్రజలకు అందుబాటులో ఉంటున్న వెంకన్న భవిష్యత్ మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు వర్తక సంఘం అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సోమ సంతోష్ కుమార్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గుండా రాములు, పట్టణ కోశాధికారి బుక్క విశ్వనాథం, వీరవెల్లి ప్రవీణ్ కుమార్, మండల నాయకులు మాశెట్టి వెంకన్న, బుస్స రవి,సోమ నర్సయ్య, బండారు ప్రసాద్,మిట్టపల్లి నాగేష్,,అనంతుల వెంకటేశ్వర్లు, మురారిశెట్టి శ్రీధర్, గుజ్జ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం.



**మోత్కూరు: ఫిబ్రవరి 20 (వార్తా వేదిక సూర్య )**
ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు ఒక వరం లాంటిదని భాజపా తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కడియం రామచంద్రయ్య అన్నారు. మండలంలోని పనకబండ గ్రామానికి చెందిన మారుపాక మమత ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లో రెనోవా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. నిరుపేద కుటుంబానికి చెందిన మమత ముఖ్యమంత్రి సహాయనిది కోసం స్థానికుడైన భాజపా మండల ఉపాధ్యక్షుడు ఆ గ్రామ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం తెలియపర్చగా ఆయన కడియం రామచంద్రయ్య ద్వారా కేంద్రమంత్రి గంగారపు కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసి 12000 వేల రూపాయలు మంజూరు చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని బాధిత మమతకు శుక్రవారం హైదరాబాద్ లోని కడియం రామచంద్రయ్య నివాసంలో అందజేసినట్లు మల్లేశం తెలిపారు.ఈ కార్యక్రమంలో భాజాపాకిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండా శ్రీనివాస్ రెడ్డి, రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి వరిపంటకు నీరు అందక ఎండుతున్న పొలాలు

ఆందోళనలో రైతులు..



**మోత్కూరు: ఫిబ్రవరి 20 (వార్తా వేదిక సూర్య )**
మండలంలోని సదర్శాపురం గ్రామంలో యాసంగి పంటకు నీరు అందక వరి పొలాలు ఎండిపోతున్నాయి. వేసవికాలం ఇప్పుడిప్పుడే మొదలు అవుతున్న ఈ తరుణంలో చేతికి వచ్చిన పంటకు ఎండి పోతున్నాయి. ఇక్కడ వరి పంటలకు బృందావన్ కాల్వ నుంచి ఈ గ్రామ చెక్ డ్యాంలో నీరు అందించేది ప్రస్తుతం చెక్ డ్యాం కూడా నీరు లేక వరి పంటలకు ముప్పు వాటిల్లింది. ఈ చెక్ డ్యాం క్రింద రైతులు 100 నుంచి 150 మంది వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారు. చేతికి వచ్చిన వరి పొలాలు ఎండిపోతున్న వాటిని చూసి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఎండిపోతున్న. పొలాలకు సాగు నీరును గంధమల్ల రిజర్వాయర్ నుండి అందించాలని ఆ గ్రామ రైతులు దొండ సోమయ్య, దొండ నర్సయ్య , తీగల రామచంద్రు మంగళపల్లి వెంకన్న, దొండ యాదయ్య లు కోరారు.



# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మెన్. .



**మోత్కూరు: ఫిబ్రవరి 20 ( వార్తా వేదిక సూర్య)**
తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరా ,భారీ నీటిపారుదల శాఖ నల్ల మాద మంత్రి ఉత్తమ్ కుమార్ ని శుక్రవారం నాడు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న,సోమ నర్సయ్య తెలిపారు. ఆమె వెంట ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి ఉన్నారు.

# అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు



**మోత్కూరు; ఫిబ్రవరి 20 (వార్తా వేదిక సూర్య )**
1500 మంది అమరులు త్యాగాల ఫలితమే తెలంగాణ ఏర్పాటైందని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధామరోజు వీరాచారి అన్నారు. శుక్రవారం నాడు ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నీళ్ళు, నిధులు ఉద్యోగాలు లేక తెలంగాణ ప్రజలు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్ర కోసం యువత అమరుల త్యాగాన్ని గుర్తించి నాడు కేంద్ర ప్రభుత్వం లోక్ సభ లో 2014 ఫిబ్రవరి 20న ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు.పదేళ్లు పరిపాలించిన బారాస , ఉద్యమకారులను గుర్తించలేదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా తెలంగాణ మలిదశ ఉద్యమ గుర్తిస్తుందని ,, చెప్పారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిన జాడ పత్తా లేదన్నారు..


# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన వైస్ చైర్మెన్ వెంకన్న .



**మోత్కూరు: ఫిబ్రవరి 20 (వార్తా వేదిక సూర్య )**
ఇటీవల మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పల్లెర్ల వెంకన్న శుక్రవారం భువనగిరి లోని కలెక్టరేట్ లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఫైళ్ల సోమిరెడ్డి నేతృత్వంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి వైస్ చైర్మెన్ వెంకన్నను శాలువాతో సన్మానించారు. తన ఎన్నికకు ఎంపీ సహకరించడం పట్ల వెంకన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్
- నాయకుడు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, ఫిబ్రవరి 20: ( వార్త వేదిక సూర్య )**
అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని 16వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. లబ్ధిదారుని దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రతి అర్హునికి లబ్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాశీ అన్నారు. స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణంలో సుమారు 6500 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడం జరిగిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబం వారి కడుపు నింపుకొని, ఆర్థికంగా బలపడడమే లక్ష్యంగా కోరుట్ల నియోజకవర్గాన్ని దోచుకున్నారని ఆరోపించారు. రానున్న రోజుల్లో నియోజక వర్గంలో ఇండ్లు లేని నిరుపేదల గుర్తించి ఇండ్లను మంజూరు చేసి అందరికీ సొంతింటి కల నెరవేరుస్తాశీ అన్నారు . కోరుట్ల నియోజక వర్గంలోని పలు గ్రామాలలో కూడా ఇందిరమ్మ నూతన గృహప్రవేశాలకు హాజరై లబ్ధిదారుల దంపతులకు నూతన వస్త్రాలను జువ్వాడి కృష్ణారావు అందించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బలిజ రాజారెడ్డి, అంబేద్కర్ సంఘ నాయకులు ఉయ్యాల నరసయ్య, పసుల కృష్ణ ప్రసాద్, ఉయ్యాల శేఖర్, పసుల చిన్నయ్య, మగ్గిడి వెంకటి, బలిజ శివప్రసాద్, లబ్ధిదారుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.



## డిప్ బ్రెయిన్ స్టిములేషన్ ( డీ బి ఎస్ ) చికిత్స కోసం అత్యాధునిక పరికరాలతో యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ యూనిట్ సిద్ధం

**– యశోద హాస్పిటల్ డాక్టర్ రాజేష్ అలుగు**




సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 20: సంగారెడ్డి ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ, పార్కినన్స్ వ్యాధి గురించి వివరించారు. పిడిఎంఆర్సి, కేసులను విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. చికిత్స అనంతరం కోలుకున్న పార్కింగ్ సెంటర్ రోగుల వీడియోలను ప్రదర్శిస్తూ సరియైన సమయంలో సరైన వైద్యం తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యమని డాక్టర్ రాజేష్ అలుగు తెలిపారు. పార్కిన్సన్ వ్యాధి పరిస్థితి, అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సలు గురించి ప్రజల్లో అవగాహన పెంచడం అత్యంత అవసరం అన్నారు. మందులు శాస్త్ర చికిత్స లేదా (డీ బి ఎస్) వంటి ఆధునిక చికిత్స విధానాల ద్వారా తగిన శ్రద్ధ తీసుకుంటే పార్కింగ్ తో బాధపడుతున్న వారు మెరుగైన సంతృప్తికరమైన జీవితం గడపగలరని డాక్టర్ రాజేష్ అలుగు పేర్కొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ ఫిబ్రవరి 20 ( వార్తా వేదిక సూర్య):– కొండమల్లెపల్లి పట్టణంలోని సాయికృపా ఫంక్షన్ హాల్ లో జరిగిన కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన సిద్ది కృష్ణయ్య– రేణుక దంపతుల కుమార్తె కుమారుల ఇందు–తరుణ్–వరుణ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ రమావత్ తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఫిబ్రవరి 20 (వార్తా వేదిక సూర్య):– కొండమల్లెపల్లి పట్టణంలోని సాయికృపా ఫంక్షన్ హాల్ లో జరిగిన కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన సిద్ది కృష్ణయ్య– రేణుక దంపతుల కుమార్తె కుమారుల ఇందు–తరుణ్–వరుణ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ రమావత్ తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ.9.80 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కాలనీల అభివృద్ధే లక్ష్యం -- ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్**



మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య ) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు రోడ్ల నిర్మాణ పనులకు రూ. 9.80 కోట్ల నిధులతో శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, హౌసింగ్ బోర్డ్ అధికారులు, స్థానిక కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రజలకు అవసరమైన కనీస వసతులు కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా కాలనీ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ్, టి. ప్రేమ్ గౌడ్, టి. సంతోష్ గౌడ్, మసూన్ వెంకటేష్, అడికే రాజు, భాష శ్రీనివాస్, అడి కె అర్జున్, లక్ష్మారెడ్డి, గట్టయ్య, రవీందర్ రెడ్డి, ఖలీల్, శేఖర్, రఘు, సాయి గౌడ్, తిరుపతి రెడ్డి, నాని, రామకృష్ణారెడ్డి, రాము, ఏసు, ఎల్లప్ప, తిరుపతిరెడ్డి, శంకర్, కిషోర్, అనిల్, సునీల్ తదితరులు, అధికారులు, కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శివాజి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న

**– మాజీ కార్పొరేటర్ – కొంతం దీపిక నరేష్**



సికింద్రాబాద్, ఫిబ్రవరి 20(వార్త వేదిక సూర్య) ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి పురస్కరించుకొని రెజిమెంటల్ బజార్ వైదిక సంఘం కమిటీ సభ్యులు అధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ మహా సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్, టిఎన్ మురారి భాగ్యనగర్ గణేష్ సమితి కమిటి సభ్యులు, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొని రెజిమెంటల్ బజార్ వాసులకు అమూల్యమైన సందేశాన్ని ప్రసంగించారు. అదేవిధంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ వంశ తిలక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహిక హారతి తర్వాత అన్న ప్రసాదం కార్యక్రమాలు నిర్వహించారు వైదిక సంఘం కమిటీ సభ్యులైన ప్రశాంత్ రమేష్ అనిల్ ఉత్తేజ్ తిలక్ టింకు తదితరులు అభినందిస్తూ వారిని ఈ ధర్మకార్యాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రోత్సహించినందుకు స్థానిక మాజీ కార్పొరేటర్ 19 దీపిక నరేష్ అండగా నిలిచి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్







దేవరకొండ ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య) కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సాగర్ రోడ్డులో ధోనియాల మాజీ సర్పంచ్ అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్ నూతనంగా నిర్మించిన ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ శుక్రవారం డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణం రోజురోజుకు వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మినీ ఫంక్షన్ హాల్స్ నిర్మాణంతో మధ్యతరగతి కుటుంబాలు ఫంక్షన్లు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కొంతమందికి ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయన్నారు. ప్రారంభ అనంతరం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తో పాటు ప్రజాప్రతినిధులు నాయకులను అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి, ఇరిగి రామకృష్ణ, పందుల వెంకటయ్య, మేకల శ్రీనివాస్ యాదవ్, ఊటుకూరు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మేకల రాజేందర్ రెడ్డి,దేవేందర్ నాయక్, బొడ్డుపల్లి సైదులు, ఎలిమినేటి సాయి, ముచ్చర్ల కర్ణాకర్, బిజిలి లింగం, గంట మల్లేష్, బూడిద వెంకటయ్య,జట్టమోని యాదయ్య, లాలు నాయక్, సేవా నాయక్, మాడుగుల యాదగిరి, శ్రీకాంత్ యాదవ్,బొడిగ శంకర్, జితేందర్ యాదవ్,భీమ్ సింగ్, అమృతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రయోజనార్థం సామాజిక భవనాల నిర్మాణం అభినందనీయం

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- సత్యసాయి కళ్యాణ మండప నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన
- 25 ఏళ్ల ప్రస్థానంలో ఆదర్శంగా నిలిచిన సత్యసాయి పొదుపు సంఘం
- నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు వరంలా మారనున్న నూతన భవనం



మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య ) : ప్రజల సంక్షేమం కోసం, సామాజిక బాధ్యతతో చేపట్టే ప్రతి పనికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. మార్కండేయనగర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో, సత్యసాయి పరస్పర సహాయక సహకారం పొదుపు సంఘం లిమిటెడ్ ఆర్థిక సహకారంతో నిర్మించ తలపెట్టిన 'సత్యసాయి కళ్యాణ మండపం' అభివృద్ధి పనులకు గురువారం ఆయన భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రగతి పథంలో పయనిస్తున్న సత్యసాయి పొదుపు సంఘం, కేవలం ఆర్థిక లావాదేవీలకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోషదా యకమన్నారు. "ఒక సంఘం తన 25వ వార్షిక మహాసభలో కళ్యాణ మండప నిర్మాణం వంటి గొప్ప నిర్ణయం తీసుకోవడం, దానికి సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి నిధులు సమకూర్చడం వారి ఐక్యతకు నిదర్శనం" అని ఆయన కొనియాడారు. మార్కండేయనగర్ వంటి నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉండే ప్రాంతాల్లో శుభకార్యాల కోసం సొంతంగా కళ్యాణ మండపం అందుబాటులోకి రావడం గొప్ప విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుతం ఆలయాల నిర్వహణలో చేయూత నందిస్తున్న ఈ సంఘం, భవిష్యత్తులో ఈ మండప నిర్మాణాన్ని పూర్తి చేసి ఇతర కాలనీలకు, బస్తీలకు రోల్ మోడల్గా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో సంఘ గౌరవ సలహాదారు, ఆలయ కమిటీ అధ్యక్షుడు గద్దె క్రిష్ణ, వ్యవస్థాపక సలహాదారు గద్దె యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షుడు గద్దె క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, కోశాధికారి కోట పవన్ కుమార్, ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, సహాయ కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్. విడెం రమేష్, గంజి నరేష్, శిరందాసు నరేందర్, కైరంకొండ శంకర్, కంది అశోక్, బాత్కు విజయ్ కుమార్ మైలార్దే వ్పల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనంజయ్, నాయకులు టి. ప్రేమ్ గౌడ్, టి. సంతోష్ గౌడ్, మసున వెంకటేష్, స్థానిక మహిళలు గంజి పద్మమ్మ, గద్దె పద్మ, ఇతర సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మైలార్దేవ్పల్లి డివిజన్ అధ్యక్షుడిగా గుమ్మడి కుమార్ నియామకం

- నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడి



మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య ) : రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్దేవ్పల్లి డివిజన్ అధ్యక్షుడిగా గుమ్మడి కుమార్ నియ మితులయ్యారు. శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుం దని అన్నారు. మైలార్దేవ్పల్లి డివిజన్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవలో భాగస్వాములు కావాలని, గుమ్మడి కుమార్ నాయకత్వంలో డివిజన్ కమిటీ సమన్వయంతో పనిచేస్తుందని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన నాయకత్వానికి గుమ్మడి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుని పోతూ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ ముఖ్య నాయకులు, వివిధ డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

## 22న సిఆర్పీల ఆత్మీయ సమ్మేళనం -- విజయవంతం చేయాలని పిలుపు




మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య ) : ఈనెల 22వ తేదీన నిర్వహించనున్న సిఆర్పీల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సిఆర్పీ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోని హైదరాబాద్ హిమాయత్నగర్గ్రాం తంలో మినర్వా హోటల్ సమీపంలోని ముగ్ధ భవన్లో ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమంప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా కూనంనేని సాంబశివరావు, నెల్లికంటి సత్యం, పల్లా వెంకటరెడ్డి, చాడ వెంకటరెడ్డి, కలవేణ శంకర్, ఎస్ బా రాజు, ఎం. నరసింహారావు తదితరులు పాల్గొంటారని తెలిపారు. విద్యావ్యవస్థలో సుదీర్ఘకాలంగా కొనసా గుతున్న సిఆర్పీల సమస్యల పరిష్కారం కోసం ఈ వేదికను ఉపయోగించుకుని అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) అనుబంధ సంఘంగా ముందుకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయా లని నాయకులు పేర్కొ న్నారు. సమస్యల పరిష్కార దిశగా ఈ సమ్మేళనం అత్యంత కీలకమని, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొని విజయవంతం చేయాలని కోశాధికారి పోలే రమేష్ విజ్ఞప్తి చేశారు

## కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):-
చింతపల్లి మండలంలోని మాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గారితో కలిసి ఆవిష్కరించి, ఘన నివాళి అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన ప్రజాస్వామిక స్ఫూర్తి, చేసిన త్యాగం మరువలేనిదని ఎమ్మెల్యే తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ తొలి తరం ఉద్యమకారుడు, గాంధేయవాది, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ సందర్భంగా వారి కృషిని ఎమ్మెల్యే స్మరించుకున్నారు. బాపూజీతో విగ్రహాన్ని పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాపూజీ చేసిన కృషిని ఆదర్శంగా చేసుకుని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. వాటిని కొనసాగిస్తూ, బీసీ వర్గాల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయడమే వారికి మనమందించే ఘననివాళి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం కుర్మడ్ ఃఅ రోడ్డు మార్కెండేయ కాలనీ నిర్వకహించిన గణపతి శివ పార్వతుల ఆంజనేయ స్వామి నవగ్రహ దేవాలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు,మండల ముఖ్య నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు , యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పెండింగ్ లో ఉన్నటువంటి 8500 కోట్లు స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని




దేవరకొండ ఫిబ్రవరి 20( వార్త వేదిక సూర్య):-
సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ దేవరకొండ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ముందు ఎంపీ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాధర్న నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే 8500 కోట్లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో విద్యార్థులకు కావలసినటువంటి పెండింగ్ స్కాలర్షిప్ల కాస్మోటిక్ చార్జీలు, పాకెట్ మనీ తక్షణమే విడుదల చేసే విధంగా ప్రాణాలిక రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చల్లేటి భాస్కరాచారి, రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేశ్వర్లు, గణేష్,వెంకట యాదవ్, వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



దేవరకొండ ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):-
దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్ లో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జయంతి వేడుకల్లో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు గిరిజన నాయకులు, అధికారులతో కలిసి భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి



దేవరకొండ ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):-
శుక్రవారం రోజున చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికీ చెందిన మాజీ ఉప సర్పంచ్ శ్రీమతి శ్రీ బొడ్డుపల్లి యాదయ్య విజయ గార్ల కుమార్తె (స్రవంతి ప్రవీణ్ కుమార్) ల పీ ఏ పల్లి మండల కేంద్రంలోని శరత్ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలేనరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ శోభారాణి ఏవీ రెడ్డి, మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, ఇప్ప తిరుపతి రెడ్డి, వెంకన్న, వెంకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, చిత్రియాల గ్రామ ప్రజలు, మరియు తదితరులు పాల్గొన్నరు



## క్రీడలతో మానసిక నైపుణ్యం పెరుగుదల

దేవరకొండ ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):-
క్రిడలతో మానసిక నైపుణ్యం మెరుగుపడుతుందని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా మైనార్టీ యూత్ వారు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక, శరీరక ఎదుగుదలకు దోహదపడతాయని అన్నారు. వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన మైనార్టీ యూత్ వారికి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్, వార్డు సభ్యులు వస్కుల బకలయ్య, బిజిలీ లింగం, ఊరే నరేష్, కప్పెర కొండల్, సహకరించిన దాతలు జితేందర్ యాదవ్,ఎండీ లతీఫ్, నరేందర్, మైనార్టీ యూత్ ఆర్గనైజర్స్ సభ్యులు ఎస్ డి హబీబ్, ఎస్ డి నదీమ్ ఎస్.కె ఇలియాస్, ఎస్డి. సయ్యద్ తదితరులు పాల్గొన్నారు

## విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయాలి

- ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఏ శ్రీనివాసరెడ్డి
- పదోన్నతి రావడంతో బాధ్యత పెరిగి ఇంకా ఉన్నత సేవలు అందించాలి
- ఎక్సైజ్ సూపరిండెంట్ సంతోష్



నల్లగొండ , ఫిబ్రవరి 20 (వార్తా వేదిక సూర్య )
విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఏ శ్రీనివాసరెడ్డి, ఎక్సైజ్ సూపరిండెంట్ సంతోష్ లు అన్నారు. ఎక్సైజ్ శాఖ నల్లగొండ ఐదవ జోన్ అయిన నల్లగొండ, జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న 14 మందికి వారు శుక్రవారం పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదోన్నతి రావడంతో బాధ్యత పెరిగి ఇంకా ఉన్నత సేవలు అందించాలని అన్నారు. పదోన్నతులు పొందిన హెడ్ కానిస్టేబులు డిప్యూటీ కమిషనర్, ఎక్సైజ్ సూపరిండెంట్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ జిల్లా నాయకులను అధికారులు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోకల స్వామి, జనరల్ సెక్రెటరీ శాంతయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ అయూబ్ అలీ, సీనయ్య, శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారు చేసి విక్రయిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ.ఎం సంజీవ రెడ్డి



గట్టుప్పల.ఫిబ్రవరి.20.(వార్త వేదిక సూర్య)
గట్టుప్పల మండలంలో బెల్ట్ షాపులు నాటు సార తయారీ అమ్మకాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎం.సంజీవ రెడ్డి తెలిపారు. శుక్రవారం పలు తండాల్లో ఎస్ఐ తనిఖీలు చేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, ట్రాఫిక్ నిబంధనలకు ఆటంకం కలిగించిన ప్రభుత్వ ఉద్యోగులపై అసభ్యంగా ప్రవర్తించిన చట్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నారు. బెల్ట్ షాప్ లు నాటు సారా తయారీ విక్రయించిన వారిపై తగిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి 5.లక్షల వరకు జరిమానా విధించి బైండోవర్ చేస్తామన్నారు. మండలం లో ఎక్కడైనా బెల్ట్ షాప్ లో మద్యం నాటు సార విక్రయిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో విషాదం



సికింద్రాబాద్, ఫిబ్రవరి 21:
సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఇవాళ (శనివారం) విషాద ఘటన చోటుచేసుకుంది. ట్రైన్ ఎక్కే సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడిన వ్యక్తి.. తీవ్ర గాయాలతో మృతిచెందాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపగా, రైల్వే ప్రయాణికుల్లో భయాందోళనలు కలిగించింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగరాజు అనే వ్యక్తి సికింద్రాబాద్ నుంచి ఒంగోలు వెళ్లేందుకు స్టేషన్‌కు వచ్చాడు. సింహపురి ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ఎక్కాల్సి ఉండగా.. తొందరలో మరో ట్రైన్‌ను ఎక్కేందుకు ప్రయత్నించాడు. ట్రైన్ కదులుతున్న సమయంలో కాలు జారి ప్లాట్‌ఫామ్‌కు, ట్రైన్‌కు మధ్యలో పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలై మృతిచెందాడు.

ఈ ఘటన మరోసారి రైల్వే ప్రయాణికులకు అప్రమత్తత అవసరాన్ని గుర్తు చేసింది. ట్రైన్ కదులుతున్న సమయంలో ఎక్కేందుకు ప్రయత్నించకూడదని, అలాంటి చర్యలు ప్రాణాపాయానికి దారి తీస్తాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు. రైల్వే స్టేషన్‌లలో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. నాగరాజు మృతితో.. టుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## సదువు రాని రైతులు స్మార్ట్ ఫోన్ల లో ఎలా యూరియా బుకింగ్ చేసుకోవాలి ??

- స్మార్ట్ ఫోన్ లేని రైతు కు యూరియా లేనట్లేనా??
- స్మార్ట్ ఫోన్ల లో ఇంటర్ నెట్ లేక.. సమయానికి ఓ టి పి రాక బుకింగ్ కావడం లేదు
- “ఈ ఏడు వరి సాగు సవ్యంగా సాగేనా” !
- నల్లగొండ జిల్లా రైతులకు “యూరియా కష్టాలు”
- యాప్ బుకింగ్ పద్దతి ని తీసెయ్యాలని కోరుతున్న రైతులు
- నల్లగొండ జిల్లాలో యూరియా కొరత ఉంది
- వెంటనే సరిపడ యూరియా పంపిణీ చేయాలని కోరుతున్న రైతులు

నల్లగొండ , ఫిబ్రవరి 20 (వార్తా వేదిక సూర్య )
నల్లగొండ జిల్లా లోని ఏ గ్రామం లో రైతు ను కదిలించిన యూరియా గురించి మాట్లాడుతున్నారు. పంట పొలం లో వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉండాల్సిన రైతు యూరియా కోసం రోజుల తరబడి రైతు సేవ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నరు. రైతులు ఆరుగాలం కష్టపడి వడ్డీలకు అప్పులు తెచ్చి పంట పై పెట్టుబడి పెట్టి పంటను కంటికి రెప్పలాగ సాదుకుంటున్నారు. సరైన సమయంలో యూరియా దొరకక పంట దిగుబడి కోల్పోయి అప్పుల పాలు అయ్యే పరిస్థితి వచ్చిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మాకేమో సదువు రాదాయే. స్మార్ట్ ఫోన్లు కొనుక్కునే స్తోమత లేదాయె. యూరియా కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫెర్టిలైజర్ యాప్ ఎలా వాడాలో తెలవక పాయె. మారు మూల గ్రామాలలో ఇంటర్ నెట్ సౌకర్యం లేక యూరియా బుకింగ్ కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని రైతులు తమ పొలం పనులు మానుకొని యూరియా కోసం ఇంటర్ నెట్ సెంటర్ ల వద్ద, రైతు సేవకేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. యూరియా కొరత వలన యాప్ లో బుకింగ్ చేసే నిమిషాల ల వ్యవధి లోనే యూరియా ఐపోయిందని వస్తుందని, బుకింగ్ క్యాన్సల్ అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడ యూరియా పాత పద్ధతి లోనే పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు. **రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి బిజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత వలన రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అయిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బిజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని హెక్టార్లలో పంట సాగు విస్తీర్ణం అవుతుందో రాష్ట్ర ప్రభుత్వం దగ్గర సరైన లెక్కలు లేవని అలా లేని కారణంగానే రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత ఏర్పడుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో పాలకులు ,గానీ అధికారులు గానీ పర్యటించిన దాఖలాలు లేవని రవిగౌడ్ ఆరోపించారు. రబీ సీజన్ ప్రారంభ దశలో ఎన్ని హెక్టార్లలో సాగు పంట చేస్తున్న విషయాన్ని ముందే గమనించి ఈ పంటలకు కావలసినటువంటి యూరియా కు సంబంధించిన వివరాలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి యూరియాని దిగుమతి చేసుకోవాల్సినటువంటి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. ఆ విధంగా చర్యలు చేపట్టకపోవడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత ఏర్పడింది. రైతులే ఎక్కడ రోడ్లమీదకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తారు అనే విషయాన్ని గమనించి, దేశవ్యాప్తంగా ఎక్కడ లేనటువంటి ఒక కొత్త రకమైన యాప్ తీసుకొచ్చి, యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలని నిబంధనతో రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇంటర్నెట్ సౌకర్యం పూర్తిస్థాయిలో లేనటువంటి గ్రామాలలో రైతులు యూరియాను బుక్ చేసుకోవడానికి తమ వ్యవసాయ పనులను వదులుకొని, పట్టణ ప్రాంతాలకు చేరుకొని పూర్తి సమయాన్ని ఇక్కడే ఇంటర్నెట్ల దగ్గరనే గడపాల్సి వస్తుంది. పొద్దస్తమానం ఇంటర్నెట్లో వెతికిన ఎక్కడ కూడా ఒక బస్తా దొరికే పరిస్థితి కూడా లేదు అని రవి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యూరియా యాప్ని వెంటనే రద్దుచేసి రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.



## కాంగ్రెస్ అనుబంధ సంఘాల నేతలతో సమీక్షా సమావేశం



ఖమ్మం ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):-
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించినారు, అనంతరం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా అనుబంధ సంఘ జిల్లా కమిటీలు, మండల పట్టణ గ్రామ కమిటీలు వేసి పార్టీని పటిష్ట పరుస్తూ ప్రజాపాలన గావిస్తున్న ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని తద్వారా పార్టీని పటిష్ట పరచాలని దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహచర మంత్రి వర్యులు, శాసనసభ సభ్యులు అందరూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. అదే విధంగా సర్పంచ్ ఎన్నికలలో 70 శాతం పైన, మున్సిపాలిటీ ఎన్నికలలో వంద శాతం గెలుపు సాధించామని శ్రేణులు అందరు కలిసి కట్టుగా పని చేయటం వలన మంచి ఫలితాలు సాధించామని అదే విధంగా రాబోవు ఎంపీటీసీ, జెడ్పీటిసి ప్రాదేశిక ఎన్నికలలో మంచి ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది




ఖమ్మం, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):-
ఖమ్మం, మేరా యువ భారత్ ( మినిస్ట్రీ అఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ) వారి సహకారంతో పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండల, ప్రభుత్వ ఆసుపత్రి మైదానం నందు బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించడం జరిగింది. అబ్బాయిలకు కబడ్డీ, అమ్మాయిలకు టగ్ ఆఫ్ వార్, బ్యాడ్మింటన్ (షటిల్), పరుగు వంటి క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సింగవరం గ్రామం సర్పంచ్ ఎస్.నరేష్ విద్యార్థులతో మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల జ్ఞాపకశక్తి పెంపొందించడం, మానసిక ఒత్తిడి తగ్గించుకోవడం, మరియు చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండడం వంటి మానసిక ఉల్లాసం ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని శంకర్ అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు షీల్డ్, మెడల్స్, సర్టిఫికెట్స్, ఇవ్వడం జరిగింది.

## తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసిన: పేరం మల్లయ్య



ఖమ్మం, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):-
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని, మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య, గురువారం హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడతూ.. భవిష్యత్తు లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ద్వార తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాన్ని బలోపేతం చేయాలని అదే విధంగా ఈ ఉద్యమంలో మాల కులస్తుల పాత్ర ముందు వరుసలో ఉండాలని కోరారు.

## ఏపీలో మితిమీరుతున్న గంజాయి గ్యాంగ్ ఆగడాలు



రేణిగుంట, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):-
మదనపల్లిలో గంజాయి మత్తులో కులవర్ధన్ చేసిన దారుణం మరువకముందే మరో ఘటన తిరుపతి జిల్లా రేణిగుంటలో కత్తితో, తనను తాను గాయపరుచుకుంటూ నడి రోడ్డుపై గంజాయి మత్తులో సైకో వీరంగం భయంతో పరుగులు తీసిన వాహనదారులు, స్థానికులు

## ఈనెల 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు..?

హైదరాబాద్
ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):-
హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలకు రంగం సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. ఈనెల 26 నుంచి అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచనాప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం. అయితే, ఇందుకు సంబంధించి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈనెల 23న కేబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. ఈ మేరకు కసరత్తు పూర్తి చేసిన ఆర్థిక శాఖ వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలకు తుది మెరుగులు దిద్దుతోంది. ఇక ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈనెల 28న శాసనసభలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. గత బడ్జెట్



కంటే ఈసారి కేటాయింపులు భారీగా ఉండే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యంగా సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్‌పై సమగ్రంగా చర్చించేందుకు వీలుగా సమావేశాలను 15 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. సభలో ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలకు సమాధానం ఇవ్వడంతో పాటు, పలు కీలక బిల్లులను కూడా ఈ సమావేశాల్లోనే ఆమోదించుకోవాలని అధికార పక్షం భావిస్తోంది.

## విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- శ్రీ పోతురాజు ప్రసాద్





లేపాక్షి, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):-
స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు ఈరోజు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానవ హక్కుల పరిరక్షణ సంస్థ గౌరవ అధ్యక్షుడు మరియు ఇదే పాఠశాల పూర్వ ప్రధానాచార్యులు అయిన శ్రీ పోతురాజు ప్రసాద్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన మలుపు అని, ఈ సమయంలో ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. తాను గతంలో ఈ పాఠశాలలో ప్రధానాచార్యులుగా పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ, విద్యార్థులు పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. చదువుతో పాటు సామాజిక స్పృహ, మానవ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండటం ద్వారానే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఆయన పేర్కొన్నారు. ఇదే గురుకులం లో చదివిన సురేష్ డిప్యూటీ కలెక్టర్ సాధించి మన లేపాక్షి కి పేరు ప్రతిష్టలు తెచ్చాడని మీరు కూడా అలాగే ప్రయత్నం చేయాలని అన్నారు అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేస్తూ వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ పి.ఆర్. సుందర్ రాజు గారు, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ శ్రీమతి చందన గారు, పాఠశాల ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ శ్రీ ముస్తఫా గారు, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ కమిటీ సభ్యులు విశ్రాంత సూపరింటెండెంట్ టి వి రమణ, విశ్రాంత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రుషికేశ్, గోపీనాథ్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు విలువైన సూచనలు అందించినందుకు పాఠశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ గారు శ్రీ పోతురాజు ప్రసాద్ గారిని మరియు కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- ప్రతివారం ప్రత్యేక అధికారులు పాఠశాలలు సందర్శించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్
ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):-
వచ్చే నెల 14 నుండి పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులపై ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల సన్నద్ధతపై మండల విద్యాధికారులు, ప్రత్యేక అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న నెల రోజులు పదో తరగతి విద్యార్థులకు చాలా కీలకమని అన్నారు. అందువల్ల ప్రతి వారం ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన పాఠశాలలను విధిగా సందర్శించి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రానున్న నెల రోజులపాటు ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అత్యవసరమైతే వారి స్థానంలో మరొకరికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా ప్రత్యేక తరగతులకు హాజరు అయ్యేలా, వారు పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని అన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులను అత్యవసరమైతే తప్ప ఇంటికి వెళ్లేందుకు అనుమతించకూడదని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందిస్తూ ప్రత్యేక తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను ఎలా సిద్ధం చేస్తున్నారో ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఇప్పటికే రెండు మోడల్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఆ పరీక్షల ప్రగతి నివేదిక ప్రకారం వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని విద్యాధికారులను ఆదేశించారు.

**"పీఎం శ్రీ" పెండింగ్ బిల్లులపై సమీక్ష**

జిల్లాలో పీఎం శ్రీ కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలల్లో పెండింగ్ బిల్లుల అంశంపై విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ట్రెజరీ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడితో కలిసి సమీక్షించారు. వేతన బిల్లులు మినహా అన్ని రకాల చెల్లింపులు వెనువెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్ ట్రెజరీ అధికారులు ప్రధానోపాధ్యాయులు సమర్పించిన బిల్లులను వెంటనే ఆడిట్ చేసి ఆమోదం కోసం పంపించాలని అన్నారు. వివిధ పాఠశాలల్లో వాననీటి సంరక్షణ గుంతల నిర్మాణాన్ని వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, పాఠశాలల ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## రైతు రిజిస్ట్రేషన్ నూరు శాతం పూర్తి చేయాలి



కరీంనగర్ ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):-
వివిధ రకాల కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వ కార్యక్రమాల సద్వినియోగం కోసం ఉద్దేశించిన రైతు రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ సమీక్ష సమావేశం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని రైతుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారి వద్ద మాత్రమే కాకుండా మీ సేవా కేంద్రాల్లో కూడా 15 రూపాయల రుసుముతో ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తవుతుందనే అవగాహన రైతులకు కల్పించాలని తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ పట్ల రైతులకు అవగాహన కల్పించాలని, ఫోన్ లేని రైతులు రిటేలర్ వద్ద కూడా నమోదు చేసుకొని యూరియా పొందవచ్చనే విషయాన్ని తెలియజేయాలని అన్నారు. ఈ యాప్ ను పర్యవేక్షిస్తూ ఎదురయ్యే సమస్యలను నివేదించాలని తెలిపారు. రైతు బీమాకు సంబంధించి పెండింగ్లో ఉన్న అన్ని క్లైములు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో విద్యార్థుల అవగాహన కోసం ఉద్దేశించిన మట్టి నాణ్యత పరీక్షలను ప్రతి ఒక్కరితో చేయించాలని అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమానికి సంబంధించి ప్రతి రైతుకు చెందిన ఈ కేవైసీ పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఏడిఏ మహేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## రెక్కలు విరిగిన విద్యార్థి విప్లవాలు

నిన్న బంగ్లాదేశ్‌లో, మొన్న మయన్మార్‌లో ముగిసిన, మరో పక్షం రోజుల్లో నేపాల్‌లో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికలు దక్షిణాసియా రాజకీయ మనస్థితిని నిర్దేశిస్తున్నాయి. ఈ మూడు పార్లమెంటరీ ఎన్నికలు కేవలం ప్రజాస్వామిక పరివర్తనలు మాత్రమే కాదు, అవి విద్యార్థుల తిరుగుబాటుతో సుదీర్ఘంగా కొనసాగిన రాజకీయ అల్లకల్లోల పరిస్థితుల నుంచి పర్యవసించిన చరిత్రాత్మక సంఘటనలు. బంగ్లాదేశ్‌లో ఇస్లామిక్ ఛాత్ర శిబిర్, జాతీయోబాదీ ఛాత్రదళ్ నాయకత్వంలో యువజనులు షేక్ హసీనా నాయకత్వంలోని అవామీలీగ్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిన తిరుగుబాటులో యువనేతలు నహీద్ ఇస్లాం, సర్జిస్ ఆలం కీలకపాత్ర వహించారు. మయన్మార్‌లో సైనిక ప్రభుత్వాన్ని శాసనోల్లంఘన ఉద్యమం ద్వారా ప్రతిఘటించడంలో విశ్వవిద్యాలయ విద్యార్థులు అగ్రగాములుగా నిలబడ్డారు. ప్రజాస్వామ్య అనుకూల శక్తులు అయిన నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీతోను, నేషనల్ యూనిటీ గవర్నమెంట్ లోని ప్రజాస్వామ్యవాదులతోను విద్యార్థులు కలసికట్టుగా, 2021లో కుట్రతో అధికారాన్ని కైవసం చేసుకున్న సైనికాధికారులను తీవ్రంగా వ్యతిరేకించారు. నేపాల్‌లో ఉవ్వెత్తున ఎగసిన జెన్--జీ యువజనుల నిరసనలు ప్రభుత్వ వ్యవస్థలోను, సమాజంలోను పెచ్చరిల్లిపోయిన అవినీతిని ప్రతిఘటించి, నిర్మూలించడమే లక్ష్యంగా జరిగాయి. 2008 అనంతరం నేపాల్ రాజకీయాలలో చరిత్ర తిరస్కృతికి గురైన రాజరిక కాలం నాటి కులీన వర్గాలే మళ్లీ పెత్తందారులు కావడాన్ని జెన్--జీ తరం సహించలేకపోయింది. నేపాల్ చరిత్రాత్మక ఉద్యమాల (1990 జన్ ఆందోళన్, 2006 పీపుల్స్ మూవ్‌మెంట్ మొదలైనవి) వలే కాకుండా జెన్--జీ యువజనుల సమీకరణ చాలా నిష్పాక్షికంగా జరిగింది. సామాజిక మాధ్యమాల ద్వారా అపూర్వరీతిలో జెన్--జీ నిరసనకారుల మధ్య సమన్వయం సాధ్యమయింది. రాబోయే ఎన్నికలలో సంప్రదాయ రాజకీయవర్గాలను వ్యతిరేకిస్తున్న శక్తులను పటిష్ఠపరచడంలో యువ ఉద్యమకారులు తీవ్ర కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా 2022లో ఖాట్మండ్ మేయర్ పదవికి ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి బాలెన్ షాకు పూర్తి మద్దతునిస్తున్నారు. సంప్రదాయేతర రాజకీయ శక్తుల వైపు జెన్--జీ మొగ్గు చూపుతోందనడానికి ఇది స్పష్టమైన తార్కాణం. అయితే నేపాల్‌లో జెన్--జీ నిరసనకారులు దేశవ్యాప్త యువజన పార్టీగా సంఘటితం కాలేదు. ఈ మూడు దేశాల-- బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్-- లోను యువజనుల నిరసనలు, ఉద్యమాల తరువాతనే ఎన్నికలు జరగడం గమనార్హం. రాజకీయ మార్పులను సాధించడంలో విద్యార్థి ఉద్యమాల ప్రభావశీలతను అది ధ్రువీకరిస్తోంది. ఈ విద్యార్థి ఉద్యమాలు ప్రభుత్వాలను కూల్చివేయడంలో విజయవంతమవుతున్నాయి, సందేహం లేదు. కొత్త పాలకులను ఎన్నుకునేందుకు ఎన్నికల నిర్వహణను అనివార్యం చేయగలుగుతున్నాయి. తీరా ఎన్నికల అనంతరం అధికార వ్యవస్థలను కైవసం చేసుకుంటున్నది మాత్రం సువ్యవస్థిత పార్టీలు, సంప్రదాయ రాజకీయ శక్తులే కావడం విస్మరించలేని వాస్తవం. విద్యార్థి ఉద్యమాల ప్రభావశీలతకు, వాటి రాజకీయ లక్ష్యాల సాధనకు మధ్య ఉన్న అంతరానికి నేషనల్ సిటిజన్స్ పార్టీ (ఎన్‌సీపీ) ఒక తాజా ఉదాహరణ. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల తిరుగుబాటు నుంచి ప్రభవించిన ఈ పార్టీ కన్వీనర్ నహీద్ ఇస్లాం ఇటీవలి పార్లమెంటరీ ఎన్నికలలో ఢాకా నుంచి విజయం సాధించారు. ఢాకాతో పాటు కేవలం అయిదు స్థానాలలో మాత్రమే ఎన్‌సీపీ విజయం సాధించింది. ఈ యువ విప్లవకారులు ఒక సంఘటిత రాజకీయశక్తిగా ఎందుకు ప్రభవించలేకపోయారు? హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారి పోరాటం ఒక తరం మార్పుకు ఆరంభంగా కనిపించింది. అయితే అది ఆరంభంగానే మిగిలిపోయింది. ఎన్నికల పోరాటంలో సంపూర్ణ విజయంగా పర్యవసించలేదు.. బంగ్లా విద్యార్థుల పోరాటం సువ్యవస్థిత పాలక వర్గాలను కదిలించి వేసింది. అయితే వారిని పూర్తిగా రంగం నుంచి తొలగించలేకపోయింది. తారీఖ్ రెహ్మాన్ నాయకత్వంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మళ్లీ ఢాకాలో అధికారానికి వచ్చింది. బంగ్లా సంప్రదాయ పాలక పార్టీలలో అది ఒకటి. మౌలికంగా ప్రగతిశీల కొత్త శక్తులేవీ అధికారానికి రాలేదు. ఇటీవలే ముగిసిన మయన్మార్ ఎన్నికలలో కూడా ఇటువంటి పరిణామాలే చోటుచేసుకున్నాయి. సైన్యం మద్దతు ఉన్న యూనియన్ సాలిడారిటీ అండ్ డెవలప్‌మెంట్ పార్టీ (యూఎస్‌డీపీ) నిర్ణయాత్మక విజయం సాధించింది. విద్యార్థుల క్రియాశీలత పార్లమెంటరీ పోరాట పద్ధతులుగా పరిణమించలేదు. చారిత్రకంగా మయన్మార్‌లో ప్రభావశీల పౌర రాజకీయ శక్తి నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ. కుట్రతో అధికారంలోకి వచ్చిన సైనికాధికారులు ఆ ప్రజాస్వామిక సంస్థను పూర్తిగా అణచివేశారు. ఆంగ్‌సాన్ సూకీపైనే ఆధారపడి ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని అభివృద్ధి పరచుకోవడంలో ఎన్‌ఎల్‌డీ విఫలమవడం కూడా దాని అణచివేతకు దారితీసింది. సూకీ అధికారంలోకి వచ్చిన తరువాత, 1988 విప్లవంలో ప్రముఖ పాత్ర వహించిన విద్యార్థినాయకులు ఎవరినీ ఆమె ఏ విధంగానూ ప్రోత్సహించలేదు విద్యార్థి ఉద్యమాలు విశాల సమాజం నుంచి సంపూర్ణ మద్దతును పొందుతున్నాయి. రాజకీయ, పాలనా వ్యవస్థల్లో మౌలిక మార్పులపట్ల విస్తృత స్థాయిలో ఆశాభావాలను నెలకొల్పుతున్నాయి. విశ్వవిద్యాలయాలు చైతన్యశీల భావాలకు నెలవులు. అక్కడి విద్యార్థి లోకంలో భావవ్యాప్తి శీఘ్రగతిన జరగడం పరిపాటి. వ్యవస్థలను ప్రతిఘటించడంలో ముందుండడమే కాకుండా, ఆ కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే ఎలాంటి చిక్కులనైనా ఎదుర్కోవడానికి వారు సాహసిస్తారు. ఆ సాహస గుణం వల్లే విద్యార్థి ఉద్యమాలు ప్రభావదాయకమూ, సంచలనాత్మకమూ అవుతున్నాయి. నేపాల్ పార్లమెంటుకు త్వరలో జరగనున్న ఎన్నికలు భారత్‌తో సహా ఇరుగు పొరుగు దేశాలనే కాకుండా అంతర్జాతీయ సమాజం దృష్టిని కూడా విశేషంగా ఆకర్షిస్తున్నాయి. మున్నెన్నడూ లేని రీతిలో జెన్--జీ నిరసనలు ప్రజ్వరిల్లడమే అందుకు ప్రధాన కారణం. ఆ ఉద్యమానికి చెప్పదగ్గ ప్రభావశీల నాయకులు ఎవరూ లేరు. ఆ ఉద్యమం చాలావరకు వికేంద్రీకృతంగా జరిగింది. పార్లమెంటరీ ఎన్నికలలో పోటీ చేస్తున్న యువ నాయకుల్లో కొంతమందికి మునిసిపాలిటీల స్థాయిలో పాలనానుభవం ఉన్నది. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఉద్యమానికి నేషనల్ సిటిజన్స్ పార్టీ వలే నేపాల్ యువ ఉద్యమకారులను సంఘటితపరిచిన ఒక దేశవ్యాప్త సంస్థ ఏదీ లేదు. ఏ ఉద్యమానికి అయినా పటిష్ఠ సంస్థాగత నిర్మాణమూ, దీర్ఘకాలిక లక్ష్యమూ, నిబద్ధత తప్పనిసరిగా ఉండాలి. బంగ్లాదేశ్‌లో వలే నేపాల్‌లో కూడా యువ ఉద్యమకారులు ఎన్నికలలో ప్రభావశీల విజయాలు సాధించలేకపోయేందుకే ఆస్కారమున్నది యువజన ఉద్యమాలు, నిరసన పోరాటాలూ స్వతఃస్సిద్ధంగా తాత్కాలికమైనవి. సువ్యవస్థిత రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, మత సంబంధ సంస్థల కార్యకర్తల వలే విద్యార్థి ఉద్యమకారులు లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించి సుదీర్ఘకాలం పోరాడేందుకు అవసరమైన యంత్రాంగం ఉండదు. సరైన, పటిష్ఠ నాయకత్వ లోపం గురించి మరి చెప్పనవసరం లేదు. మద్దతుదారులు కూడా ఉద్యమంపై త్వరితంగా ఆసక్తి కోల్పోవడం కద్దు. ఏ సమస్యల పరిష్కారానికి ఉద్యమం ప్రారంభమయిందో వాటిని విస్మరిస్తారు. నిజానికి చాలా మందికి ఆ సమస్యలపై సరైన, లోతైన అవగాహన ఉండదు. లక్ష్య సాధన పట్ల నిబద్ధత కూడా ఉండదు. విద్యార్థి ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగసిపడతాయి. సమాజంతో సంభాషిస్తాయి. ప్రజా చర్చలను ప్రభావితం చేస్తాయి. అధికార పీఠాలపై ఉన్న వారిని కూలదోస్తాయి. తాము నిలదీసిన సమస్యలను పరిష్కరించేందుకు, ఎలుగెత్తిన లక్ష్యాల పరిపూర్తికై రాజ్యవ్యవస్థలో అంతర్భాగమయ్యేందుకు పోరాడుతాయి. అదొక ఎడతెగని పోరాటం! విద్యార్థి ఉద్యమాల చరిత్ర పాఠమిది. ఇది పునరావృతమవుతూనే ఉంటుంది. వీధుల్లో నిర్వహించే పోరాటాలకు మద్దతు పొందడమనేది ఎన్నికలలో విజయసాధనకు మౌలికంగా భిన్నమైనది. ఉద్యమిస్తున్న వేళ లభించే ప్రాధాన్యం, మహత్వాన్ని అధికార కైవసంగా భ్రమపడకూడదు. మన ఇరుగుపొరుగు దేశాల పార్లమెంటరీ ఎన్నికలే అందుకు నిదర్శనం.

# స్మశాన వాటికల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**– మైనారిటీ శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే**



గూడూరు, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- గూడూరు నియోజకవర్గంలో ముస్లిం, క్రిస్టియన్ల స్మశాన వాటికలకు ప్రహరీ, రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గురువారం అమరావతిలో మైనారిటీ శాఖ మంత్రి గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కోరారు. అసెంబ్లీ సమావేశాలలో భాగంగా ఎమ్మెల్యే మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందించారు. వాకాడు మండలం కేంద్రంలోని షాదీ మంజిల్లో డైనింగ్ హాల్, కిచెన్ రూమ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలఅఱ కోరారు. కోట మండలం చంద్రశేఖరపురంలోని ముస్లిం స్మశాన వాటికకు ప్రహరీ, సీసీ రోడ్డు మంజూరుకు, గూడూరు పట్టణ పరిధిలో క్రిస్టియన్లకు ఫంక్షన్ హాల్ మంజూరు చేయాలని, గూడూరు గాంధీనగర్లో క్రిస్టియన్ స్మశాన వాటికకు ప్రహరీ నిర్మాణానికి మంజూరు చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గంలోని పలు చర్చిల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో అనుమతులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

# రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు పౌష్టికాహారం పంపిణీ



గూడూరు, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీలక్ష్మి, పీఎం. రావు దంపతుల ధాతృత్వంతో హాకీ క్రీడాకారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ ఉపాధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శ్రీలక్ష్మి పీఎం రావు దంపతులు ప్రతి నెల క్రమం తప్పకుండా హాకీ క్రీడాకారులకు పౌష్టికాహారం అందించటం అభినందనీయమన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రాఘవరెడ్డి, శ్రీకంటి రామ్ మోహన్ రావు, వాసు గౌడ్, ధనంజయ రెడ్డి, మందిపాటి శ్రీనివాసులు, సిద్దా రెడ్డి, గిరిబాబు, కృష్ణంరాజు, సేగు శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, దిలీప్ రాజు, నవీన్ జయ కుమార్, కోదండరామయ్య, శ్రీనివాసరావు, పాదర్తి ప్రసాద్, హరినాథ్ రెడ్డి, బలరాం రెడ్డి, హాకీ కోచ్ దీపు, హాకీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్లూమ్ కమిషనర్ రేఖారాణిని కలిసిన ఎమ్మెల్యే



గూడూరు, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో హ్యాండ్లూమ్ కమిషనర్ రేఖరాణిని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్స్, హ్యాండ్ క్రాఫ్ట్ వస్తువులను వీక్షించారు. తెలుగు ప్రజల సంప్రదాయాలు ఉట్టిపడేలా చేతితో తయారుచేసిన వస్తువులు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు.

# ఉపాధి కూలీలకు కొలతలకు అతీతంగా వేతనం ఇవ్వాలి



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- ఉపాధి కూలీలకు కొలతలకు అతీతంగా వేతనం ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం శ్రీకాళహస్తి మండలం ముచ్చువోలు గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి యువత, మహిళలు వలస వెళ్లకుండా నిలువరించేందుకు సాధించుకున్న ఉపాధి చట్టాన్ని కూలీలే కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. పనిచేసే ప్రదేశాల్లో తాగునీరు, మజ్జిగ, మెడికల్ కిట్, టెంట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో తీవ్ర ఎండలను దృష్టిలో ఉంచుకుని అదనపు వేతనాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే కూలీలకు పనిముట్లు అందించడంలో కేంద్ర ప్రభుత్వం గత 15 ఏళ్లుగా విఫలమైందని విమర్శించారు. జాబ్ కార్డులకు అతీతంగా పనులు కల్పించి, ఏడాదికి 200 పని దినాలు హామీగా ఇచ్చి రోజుకు రూ.600 వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్, సువర్ణ, సుధా కుమారి, గిరిజ, సుభాషిని, మాధవి, ఉష, భూలోకం నారాయణ, విజయ తదితర ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఆపన్నులను ఆదుకోవడం అదృష్టంగా భావించాలి

**– డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలీ**



నెల్లూరు, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- ఆపన్నులను ఆదుకోవడం ప్రతి ఒక్కరూ అదృష్టంగా భావించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలీ అన్నారు. గురువారం కొండాయపాలెం అ బైండింగ్ హోప్ ట్రస్టులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నిర్మల్ కుమార్ గత నాలుగేళ్లుగా టీబి, క్యాన్సర్ బాధితులతో పాటు చిన్నారులకు ఒక్కొక్కరికి 1500 రూపాయల విలువైన న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్లు 600 మందికి అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందించే మందులతో పాటు న్యూట్రిషన్ ఫుడ్ తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. చాలామంది ధనవంతులు ఉన్నారని, కానీ కొందరు మాత్రమే మనస్ఫూర్తిగా సేవ చేస్తారన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గురువారం పుట్టినరోజు జరుపుకుంటున్న డాక్టర్ నిర్మల్ కుమార్ ను అభినందించి ఘనంగా సత్కరించారు. నిర్మల్ కుమార్ మాట్లాడుతూ న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్లను ఎన్జీవోలు ప్రభుత్వ అధికారుల సహాయంతో ప్రతినెల అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జయప్రకాష్, ఫాదర్ లివింగ్టన్, సిస్టర్ రమ, సిస్టర్ జయ, మరియమ్మ, నళిని నిర్మల, విలియమ్స్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 26 నుంచి జనసేన ఉద్యమి క్రియాశీలక నమోదు కార్యక్రమం




వెంకటాచలం, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- ఫిబ్రవరి 26 నుంచి జనసేన ఉద్యమి క్రియాశీలక నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని సేన సిద్ధంగా ఉండాలని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు అన్నారు. గురువారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 15వ తేదీన డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రెండు కోట్ల రూపాయలతో పార్టీ సభ్యత్వాన్ని మొదటిసారిగా తీసుకోవడం ఎంతో హర్షించదగిన విషయమన్నారు. అదేవిధంగా ముందస్తుగానే పిఠాపురంలో ఉద్యమి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో క్రియాశీలక సభ్యత్వాలు చేసే వాలంటీర్ వ్యవస్థ, క్రియాశీలక సభ్యులు పార్టీకి వివిధ రకాల సేవలు అందించిన వారిని మూడు విభాగాలుగా విభజించి త్రిశూల వ్యూహంలో భాగంగా పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకత్వాన్ని బలపరిచే విధంగా పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇందులో ఉద్యమి, సాధక్, ప్రదాతలుగా, వర్గీకరించినట్లు తెలిపారు.
ఉద్యమి అంటే పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకొని సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసేందుకు ముందుకు వచ్చి సభ్యత్వం తీసుకునే వారని, సాదక్ అంటే పార్టీ పోరాటానికి మరింత బలాన్ని చేకూర్చేలా కొత్తవారిని ప్రభావితం చేస్తూ, నవతరంలో ప్రేరణ కలిగించి పార్టీలోకి ఆహ్వానిస్తూ సభ్యత్వాలు చేయించేవారని, ప్రదాత అంటే పార్టీకి పరోక్షంగా ఆర్థికంగా సాంకేతిక, మేధో పరమైన సహకారం అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారని వివరించారు. ఇదేవిధంగా పార్టీని బలపరిచేందుకు అన్ని విధాల అండదండలుగా నిలబడిన వారిని ప్రోత్సహించే విధంగా ప్రారంభమవుతుందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఉన్న ప్రతి కార్యకర్త కూడా ఉత్సాహంగా ప్రదాతలుగా పాల్గొని పార్టీకి అండగా ఉండి పార్టీలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, పోట్లూరు సుబ్రహ్మణ్యం, మనుబోలు మండల ప్రధాన కార్యదర్శి శివరాత్రి సందీప్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుకు మీడియా ప్రతినిధుల చేయూత



ఓజిలి, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- ఓజిలి మండలం చిలమానుచేను గ్రామానికి చెందిన తలారి నాగరాజు గూడూరు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నాడు. అతనికి మధుమేహం ఎక్కువ కావడంతో కిడ్నీలు పాడయ్యాయి. అంతే కాకుండా కంటి చూపు కూడ తగ్గింది. నిరుపేద కుటుంబం కావడంతో సరైన వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో నాగరాజు కుటుంబం ఉంది. గూడూరుకు చెందిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పలువురు స్పందించారు. వెంటనే రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు 15 వేలు, పెన్వర్ కంపెనీ డైరెక్టర్ గంటా మధు క్రిష్ణ మరో 15 వేల రూపాయలను అందజేశారు. 30వేల రూపాయల నగదును చిలమానుచేను గ్రామంలో ఉంటున్న నాగరాజు కుటుంబానికి గురువారం అందజేశారు. ఇంకా మరికొంతమంది ఫోన్ పే నుండి తగిన సాయం అఅందించారు.
దాతలు స్పందించి నాగరాజు వైద్యానికి సాయం అందించాలని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అల్తాఫ్, అనీల్, రఘు, సతీష్, మస్తాన్ తదితరులు కోరారు.

# హైందవ ధర్మం బాగుంటేనే విశ్వ కళ్యాణం

– హిందూ చైతన్య వేదిక కన్వీనర్ మల్లికార్జున్



గూడూరు, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- హైందవ ధర్మం బాగుంటేనే విశ్వ కళ్యాణం జరుగుతుందని చైతన్య వేదిక కన్వీనర్ మల్లికార్జున్ అన్నారు. నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో గురువారం హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హిందూ చైతన్య వేదిక నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ నుండి పలు సంస్థలు, హిందువుల ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకు జై.. ఛత్రపతి శివాజీకి జై అంటూ నినాదాలు చేశారు. హిందువులు డాన్సులు చేస్తూ సందడి చేశారు. కన్వీనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్ హిందువుల ఆరాధ్య దైవం మరాఠా యోధుడు భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గూడూరు పట్టణం నందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించామన్నారు. లోక కళ్యాణం కోసం హిందువులందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రపంచమంతా హిందుత్వం పెరుగుతోందని ప్రపంచ శాంతి కోసం హైందవ ధర్మం ఎప్పుడు ముందుంటుందన్నారు. భవాని మాత ఆశీస్సులతో హిందూ సామ్రాజ్య స్థాపన కోసం అహర్నిశలు కృషి చేసి తన జీవితం మొత్తం హైందవ ధర్మాన్ని కాపాడుటకై ప్రాణాలు అర్పించిన మహావీరుడు ఛత్రపతి శివాజీ అన్నారు.
మహనీయులను ఆదర్శంగా తీసుకొని హిందువులందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు యుగంధర్, కిషోర్, జయరామ్, చంద్రనీల్, ప్రసాద్ రెడ్డి, రాజేష్, దయాకర్, మనోజ్, బాలకృష్ణ నాయుడు, కిరణ్, సురేందర్ రెడ్డి, బైరప్ప తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 36ను వెంటనే అమలు చేయాలి

**– గూడూరులో సహకార సంఘ ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రారంభం**



గూడూరు, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- జీవో నెంబర్ 36ను వెంటనే అమలుపరిచి పెండింగ్లో ఉన్న వేతన సవరణలు చేయాలని అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ యూనియన్ నాయకులు రామానాయుడు డిమాండ్ చేశారు. గురువారం గూడూరు పట్టణంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సహకార సంఘం కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. యూనియన్ నాయకులు రామానాయుడు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అనేక సమస్యలు ఉన్నాయని, గత రెండు నెలలుగా పలు నిరసనల ద్వారా ప్రభుత్వానికి తెలియజేశామని అయినా పట్టించుకోలేదన్నారు. జీవో నెంబర్ 36 ను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే సహకార సంఘ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఉద్యోగులకు ఐదు లక్షలు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ఈ నెల 24వ తేదీలోపు ప్రభుత్వం పరిష్కరించకపోతే 25వ తేదీ నుండి విజయవాడలో ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభిస్తామని తెలిపారు.
ఈ నిరసన కార్యక్రమంలో నారాయణ, రాధాకృష్ణయ్య, మల్లీశ్వరయ్య, సహకార సంఘ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# దుగరాజపట్నం పంట పొలాల్లో అధికారులు పరిశీలన



వాకాడు, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- వాకాడు మండలం దుగరాజపట్నం గ్రామంలో రొయ్యలు గుంటలతో కాలుష్యం పెరిగి పంటలు పండించలేకున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గురువారం వాకాడు తాహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీఓ రెడ్డి నాయక్, అగ్రికల్చర్ అధికారి దీప అక్వా సాగును పరిశీలించారు. న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# నెలవంక దర్శనంతో ఉపవాసాలు

**– మసీదు ఎదుట ముస్లిం యువత సంబరాలు**







గూడూరు, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- నెలవంక దర్శనంతో రంజాన్ నెల గురువారం నుండి ప్రారంభం కానుంది. గూడూరు పట్టణంలోని బజారు వీధిలో ఉన్న పెద్ద మసీదు వద్ద నెలవంక దర్శనంతో ముస్లింలు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మసీదు కమిటీ సభ్యులు ముత్తుజ మాట్లాడుతూ 30 రోజులపాటు పవిత్ర రంజాన్ ఉపవాసాలు కొనసాగుతాయని ప్రతిరోజు సాయంత్రం ఆష్ (గంజి)పంపిణీ చేస్తామని తెలిపారు. అలాగే వేకువజామున మసీదులో సహరీ (ఉచిత భోజనం వసతి ) ఉంటుందని తెలిపారు. ఈ సంబరాల్లో సందాని బాషా, వలి అహ్మద్, హిదాయతుల్లా, నుశ్రత్, ముస్లిం యువత భారీగా పాల్గొన్నారు.

# నెల్లూరు కలెక్టరేట్ లో ఉద్యోగుల గ్రీవెన్స్ డే



నెల్లూరు, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నెల్లూరు జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ఎంప్లాయిస్ గ్రీవెన్స్ డే లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులు వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు . జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్ ప్రతి ఉద్యోగితో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు . అనంతరం సంబంధిత దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు అందజేసి నిబంధనల మేరకు సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో సమీర్ ఖాన్ భేటీ



నెల్లూరు, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముస్లిం మత పెద్దలతో కలిసి ఆ పార్టీ మేధావుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సమీర్ ఖాన్ విజయవాడలో గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పవిత్ర గ్రంథమైన ఖురాన్ ను అందించారు. అనంతరం రంజాన్ తోఫాను ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మౌలానా సోహెబ్, మౌలానా ఖలీల్ అహ్మద్, 43వ డివిజన్ యువనేత ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చిల్లకూరు, ఫిబ్రవరి 20 ( వార్త వేదిక సూర్య):- నెల్లూరు జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని వరగలి క్రాస్ రోడ్డు భారత్ పెట్రోల్ బంకు సమీపంలో బుధవారం రాత్రి డివైడర్ను ఢీకొని స్కూటరిస్ట్ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు గూడూరులోని బొగ్గులదిబ్బ ప్రాంతానికి చెందిన మైపాడు సాయి మహేష్ (37 ) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. నాయుడుపేట వైపు నుంచి గూడూరు వైపు మోటార్ సైకిల్ లో వస్తుండగా లారీని తప్పించబోయి డివైడర్ను ఢీకొనడంతో మహేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిల్లకూరు ఎస్ఐ సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

